

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 30, ఆగష్టు 2025 16 పేజీలు


## సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ
# తుది ఓటర్ జాబితా..



పోలింగ్ కేంద్రాల లిస్ట్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2లో

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**పైలట్ ప్రాజెక్టుగా 23 తండాలు**



- ప్రతి గ్రామాంలో రకాల మౌలిక సతులు కల్పిస్తాం
- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- అభివృద్ధి పనులల్లో అధికారులు నిర్లక్ష్యం వహించద్దు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్
- గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలుగు వర్షిని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : రాష్ట్రంలో వెనుకబడిన గ్రామాలను గుర్తించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్,, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికై మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు.

2 లో..

ఏసిబి అధికారులకు పట్టుబడ్డ

# పంచాయితీ కార్యదర్శి



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు అదే పంచాయతీ కార్యాలయంలో 20 వేలు లంచం తీసుకుం టుండగా శుక్రవారం ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు.

వివరాలు 2వ పేజీలో...

## తెలంగాణపై
# కేంద్రం చిన్న చూపు

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



2వ పేజీలో...

గోదావరిఖని, ప్రభాతవార్త. తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూస్తుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. తెలంగాణకు వచ్చే కోటాను పూర్తిస్థాయిలో అందించాలని కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# తెలంగాణపై కేంద్రం చిన్న చూపు

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూస్తుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యపై పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. తెలంగాణకు వచ్చే కోటాను పూర్తిస్థాయిలో అందించాలని కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తొమ్మిది లక్షల టన్నుల యూరియాకు గాను నాలుగున్నర లక్షల టన్నులను మాత్రమే ఇచ్చారని, విదేశాల నుండి రావాల్సిన 30 లక్షల టన్నుల యూరియా రాలేదని మంత్రులు తెలపడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యల మూలంగా విదేశీ నుండి యూరియా రావడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల టన్నుల యూరియాను అందించడం జరుగుతుందని నడ్డా ఒప్పుకోవడం జరిగిందని, వచ్చే వారం, పది రోజుల్లో 25 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి అందిస్తామని చెప్పారని తెలిపారు. ఇప్పటికే రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సందర్శించి కర్మాగారంలో ఏర్పడిన లోపాలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. కర్మాగారంలో తలెత్తిన లోపాలను సవరించి ఉత్పత్తి దశలోకి తీసుకు రావాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్లాంట్‌లో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని కేంద్ర మంత్రులకు వివరించడం జరిగిందని తెలిపారు. దేశ ప్రధాని గ్రౌండ్ లెవల్‌లోకి వచ్చి ఫ్యాక్టరీలో జరిగే లోపాలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రామగుండం విమానాశ్రయంపై ఇప్పటికే కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది నుంచి పది విమానాశ్రయాలు ఉంటే తెలంగాణలో మాత్రం ఒకే ఒక విమానాశ్రయం ఉందని వివరించడం జరిగిందని తెలిపారు. రామగుండం ప్రజల చిరకాల కోరిక నెరవేర్చేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రామగుండంలో



ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఆసుపత్రిని నెలకొల్పాలని కోరడం జరిగిందన్నారు. పాలకుర్తి మండలం కన్నాల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర మంత్రులను, రైల్వే అధికారులను కలవడం జరిగిందని తెలిపారు. 80 కోట్ల నిధులతో నిర్మాణానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని అన్నారు. త్వరితగతిన పనులను ప్రారంభించి ప్రజా రవాణా మెరుగుపడేలా చూస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇఎస్ఐ ఆసుపత్రికి హామీ ఇచ్చానని, దీని కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రుల కలిసి సమస్యలను వివరించానని తెలిపారు. దీంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం వెంటనే 150 కోట్లతో ఇఎ!!సఐ ఆసుపత్రి టెండర్ పనులకు పిలిచిందన్నారు. ఫ్లడ్ ఏరియాల్లో మునిగిన పంట పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేసిందని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని, ప్రజల్లో ఉనికి కోల్పోతున్నామనే భయం బిజెపికి పట్టుకుంద న్నారు. ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పక్షన పోరాడుతామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి సహాయం కావాలన్న అధికారులను, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

### ఏసిబి అధికారులకు

# పట్టుబడ్డ పంచాయితీ కార్యదర్శి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు అదే పంచాయితీ కార్యాలయం 20 వేలు లంచం తీసుకుం టుండగా శుక్రవారం ఏసిబి డీఎస్పీ విజయ్ కుమార్ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు. వివరాల్లోకి వెళితే.... వీణవంక మండలం చల్లూరు పంచాయితీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బండి లక్ష్మి తన నూతన ఇంటి నిర్మాణం కోసం ఇంటి నంబరు ఇవ్వాలని అనేక సార్లు కలిసినప్పుడు ఇవ్వకుండా లంచం 20 వేలు డబ్బులు ఇస్తేనే నంబరు కేటాయిస్తామని కార్యదర్శి డిమాండ్ చేయగా ఒప్పుకున్న బాధితురాలు.... చేసేది లేక ఓ వ్యక్తి సహాయంతో కరీంనగర్ లో ఏసిబి అధికారులను ఆశ్రయించింది. బాధితురాలి సమాచారం మేరకు గ్రామ పంచాయితీ కార్యాలయ చుట్టూ ప్రక్కల వేచివున్న ఏసిబి బృందం ఆమె డబ్బులు ఇస్తుండగా పట్టుకొన్నారు. కాగా ఏసిబి డీఎస్పీ బాధితుల వాంగ్మూలాలు సేకరించి కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసిబి కోర్టు లో హాజరు పరచను న్నట్లు తెలిపారు.

**టపాసులు కాల్చిన గ్రామస్థులు ...**

అవినీతి పరుడైన పంచాయితీ కార్యదర్శి నాగరాజును ఏసిబి అధికారులు పట్టుకోవడంతో ఆనందోత్సవంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

**ప్రతి పనికి కార్యదర్శి లంచం డిమాండ్...**

గ్రామములో పంచాయితీ కార్యదర్శి నాగరాజు మరణ ధృవీకరణ పత్రం, ఇంటి నంబరు, ఇందిరమ్మ గృహాల ఫోటో క్యాప్చరింగ్, రెండో విడత దళిత బంధు యూనిట్ అనుమతి కోసం వేల రూపాయలు లంచాలు తీసుకున్నాడని అదే గ్రామానికి చెందిన కొమ్ము శ్యామ్ కుమార్ తో అనేక మంది ఎంపిడిఓ, ఎంపిఒ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**నిబంధనలు ఉన్న ఇబ్బందులకు గురి చేస్తున్న కార్యదర్శులు..**

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, పోతిరెడ్డి పల్లి పంచాయితీ సెక్రెటరీలు మరణ ధృవీకరణ పత్రాలు, ఇంటి నంబరు మార్పిడితో పాటు తదితర పనులు నిబంధనల ప్రకారం ఉంది. దరఖాస్తు చేసుకునే వారిని నెలల తరబడి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయా గ్రామాల వారు తెలిపారు. వీరిపై సంబంధిత ఎంపిడిఓ, ఎంపిఓ కు ఫిర్యాదులు స్పందించ లేదని తెలిపారు.


### సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ

# తుది ఓటర్ జాబితా..

**పోలింగ్ కేంద్రాల లిస్ట్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**ఫైలట్ ప్రాజెక్టుగా 23 తండాలు**

**ప్రతి గ్రామంలో రకాల మౌలిక వసతులు కల్పిస్తాం**

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలుగు వర్షిని**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : రాష్ట్రంలో వెనుకబడిన గ్రామాలను గుర్తించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో శుక్రవా రం మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ అలుగు వర్షిని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికై మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ సందర్భంగా, జగిత్యాల జిల్లాలో మండలాల వారిగా 23 అలిడేషన్ తాండాలు గుర్తించారు ఫైలెట్ ప్రాజెక్టుగా ఎంపికయింది విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజ్, మొదలైన అంశాల వారిగా ఉన్నటువంటి వసతులు, వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు పరిశీలించినారు. అలాగే గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసంధానం లేని రోడ్లు, సిసి రోడ్లు నిర్మాణము, పాఠశాలలలో తరగతి గదులు, వంట గది మరియు టాయ్ లెట్స్ నిర్మాణము, అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము, కమ్యూనిటి భవనములు, మహిళాశక్తి భవనము లు, విద్యుత్, వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, పశువైద్య శాలల నిర్మాణము, లైబ్రరీలు, బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌలిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81.00 కోట్లు అంచనాలను సమీక్షించి, అంశాల వారిగా వాటి కాలసిన నిధులను మంజూరి చేయడం జరుగుతుందని తెలిపినారు. జిల్లాలో ప్రతి మారుమూల గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని నివేదిక తయారు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని తండా నుండి మొదలుకొని గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు నీటి సమస్య పై తరువాత క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే నివేదికలు తయారు చేయాలని అధికారులు ఇట్టి విషయంలో అప్రమత్తంగా ఉండాలని వారు పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పాల్గొన్నారు

# యూరియా కొరతతో రైతుల గోస

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండలంలోని రైతులు యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి అన్నారు గోస చూడలేక శుక్రవారం సొసైటీ గోదామును ను రైతులతో కలిసి సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు గత సీజన్ మొదలైనప్పటి నుంచి రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు యూరియా రైతులకు అందివ్వడం లేదన్నారు ఇలాంటి పరిస్థితి గతంలో ఏనాడు లేదు 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి మండలానికి ఏ గ్రామానికి ఎన్ని యూరియా బస్తాలు ఉండాలో దానికి అనుకూలంగా ప్రణాళిక రచించి రైతులకు కేసీఆర్ స్వయంగా అందించడం జరిగిందన్నారు రైతులకి యూరియా అందించడంలో జాప్యం ఇలాగే కొనసాగితే మా పార్టీ తరఫున రాస్తారోకో ధర్నాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు



# పెన్షన్ విద్రోహ దినం విజయవంతం చేయాలి

## పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పాత పెన్షన్ సాధనకు సెప్టెంబర్ 1న టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది. ఈ సంద´ర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అలాగే అదే రోజు హైదరాబాద్ లో టీ జీ ఈ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభలో జిల్లా పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని తీర్మానించారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం , అసోసియేట్ అధ్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మెట్ పల్లి అధ్యక్షుడు వి. ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తన కుమారుడు మృతికి ఆర్ అండ్ బి అధికారుల నిరక్ష్యం

మానకొండూరు ,ప్రభాతవార్త:



ఆర్ అండ్ బి అధికారులు, వ్యవసాయ బావి యజమాని నిరక్ష ్యం వల్లే తన కుమారుడు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడని, తన కుమారుడి మృతికి కారణమైన ఆర్ అండ్ బి అధికారులు, వ్యవసాయ బావి యజమానిపై కేసు నమోదు చేయాలని ఓ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేపట్టిన సంఘటన మానకొండూరు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. మానకొండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గాలిపెల్లి ఆంజనేయులు (41) అనే యువకుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ శాఖలో ఆరోగ్య మిత్రగా కరీంనగర్ లో పనిచేస్తున్నాడు. ఆంజనేయులు భార్య, పిల్లలు కర్నూల్ లో ఉంటారు. వారిని చూసేందుకు ఆంజనేయులు 27 న తెల్లవారుజామున తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుండి బైక్ పై కరీంనగర్ కు వెళ్తున్నానని చెప్పాడు. 28 న ఉదయం జగ్గయ్య పల్లి గ్రామ సరిహద్దులో గల రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో ఆంజనేయులు మృతి చెందాడని పోలీసులు ఆంజనేయులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ప్రధాన రహదారి ప్రక్కనే వ్యవసాయ బావికి రక్షణ గోడ నిర్మాణం చేపట్టినందున తన కొడుకు బైక్ తో బావిలో పడి మృతి చెందాడని ఆర్ అండ్ బి అధికారుల నిరక్ష ్యం వల్లే వ్యవసాయ బావి యజమాని బావి కి రక్షణగా గోడ నిర్మించకుండా నిరక్ష ్యం వహించిన ఇద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి గాలి పెల్లి మధునయ్య పోలీసులకు ఫిర్యాదు చేపట్టారు. ఆంజనేయులు మృతి విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రోదనలు పలువుని కంటతడి పెట్టించాయి.

# ఓటర్ జాబితా , పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్ సమావేశం

## -అన్ని రాజకీయ పార్టీ నాయకులు హాజరు కావాలి

## -మండల ఎంపీడీవో భీమేష్

బీర్పూర్-ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో అన్ని గ్రామాలకు సంబం ధించి ఓటర్ల జాబితాను గ్రామపం చాయతీలో ప్రదర్శించి నా సంద ర్భంగా, 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా పై మరియు పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై అన్ని రాజకీయ పార్టీల తో బీర్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో 30వ తేదీ ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు మండల ఎంపీడీవో భీమేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన అధ్యక్షులు/ప్రధాన కార్యదర్శులు హాజరుకవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటర్ లిస్ట్ పైన పోలింగ్ కేంద్రాల కు సంబంధించి అభ్యంతరాలు స్వీకరించడం మార్పులు చేర్పుల గురించి చర్చ ఉంటుందని తెలిపారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కోనారావుపేట:

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడు తూ... సెల్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్నీ అనర్ధాలు కూడా ఉన్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులై సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి సాగుకుపాల్పడినా, రవాణా చేసినా మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగాఉన్నామని వారు తెలిపారు. యువత ఎక్కువ మంది మత్తుపానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ప్రాణాలువదులుకుంటున్నారని, కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగుండాలంటే యువతే కీలకమని, అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని సూచించారు. చదువుకోవాల్సిన వయసులో బెట్టింగ్లు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారన్నారు. ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారన్నారు. రుణయాప్ ను ఆశ్రయిస్తున్నారు. అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదులుతున్నారు. అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతే ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు




# భార్యను హత్య చేసిన ఘటనలో భర్తకు జీవిత ఖైదు

## –2500 రూపాయల జరిమానా

## -కీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ ,సెషన్స్ జడ్జ్ రత్న పద్మావతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య 2020 ఆగష్టు 16 వ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో భార్యా భర్తల గొడవ కారణంగా అతని భార్య సుధారాణిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేయడం జరిగింది మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య వయస్సు 57 సంవత్సరాలు ను కోర్టు లో హాజరు పరచగా సాక్షులను విచారించిన ప్రిన్సిపాల్ డిస్టిక్ సెషన్స్ జడ్జ్ రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు 2500 రూపాయల జరిమానా విధిస్తూ శుక్రవారం రోజున తీర్పును వెలువరించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లికార్జున్ అప్పటి ఇన్వెస ్టిగేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఎస్.ఐ ఆరోగ్యం సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# వివాహిత ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లెన సమత (22) అనే వివాహిత అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ శుక్రవారం తెలిపారు. గట్టుదుద్దనపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి కొమురయ్య కూతురు సమతను చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లెన అనిల్ తో 2021 సంవత్సరంలో వివాహం జరిపించారు. అనిల్ సమత కు ఇద్దరు కుమారులు ఉన్నారు. సమత గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆస్పత్రులు ఎన్ని తిరిగినా రోగం తగ్గకపోవడంతో ఈనెల 26న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించగా అక్కడి వైద్యులు పరిస్థితి విషమించిందని చెప్పడంతో హైదరాబాద్ కు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సమత చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు.

# ఎస్సార్ ఎస్పీ కెనాన్‌లో దూకి వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణానికి చెందిన వ్యక్తి జీవితం పై విరక్తి చెంది ఎస్సా రెస్పీకినాల దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం రెడ్డి కాలనీ మెట్ పల్లికి చెందిన కొయ్యడా అనిల్ తండ్రి రాజయ్య (33) అనే వ్యక్తి ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవిస్తున్నారు. అతను గత కొంతకాలంగా ప్రాంకియాసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. అతను పనిచేయలేక కుటుంబ పోషణ గురించి అప్పులు తెచ్చినాడు. ఈ క్రమంలో ఈ నెల 27న అనిల్ ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్ళినాడు. ఈనెల 28న పెద్దాపూర్ ఎస్సా రెస్పీ బ్రిడ్జి సమీపంలో కొయ్యడ అనిల్ యొక్క మృతదేహం బయటపడినది. అతని భార్య కొయ్యడ మహేశ్వరి తన భర్త శవాన్ని గుర్తించి కోరుట్ల పోలీస్ స్టేషన్లో తెలిపారు. కొయ్యడ అనిల్ ఫ్రాంక్యాసిస్ వారితో బాధపడుతూ, అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక జీవితంపై విరక్తి చెంది తనకు తానుగా ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లోకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.?

# ఆర్య సమాజ్‌లో మహాన్నప్రసాద వితరణ

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్య సమాజ్‌లో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవరోజు దొడ్డిపాటి అనిల్ రజిని (విశ్వం సౌండ్స్) దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 1500 మందికిపైగా భక్తులు పాల్గొన్నారని వితరణ దాతలు అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అన్ని ఆడంబరాలు మరిచిపోయి అందరూ ఒకచోట చేరి సంపత్తి భోజనం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ వినాయక మండపం నిర్వాహకులు పెండెం శివానంద్, మండ హరీష్, పుల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం

## ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:

ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీంను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు. నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.



# శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో గణపతి హోమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు, గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, ఆ వినాయకుని కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు.అనంతరం త్రిశక్తి మాతకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, కార్యకర్తలు గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, కార్తీక్, రాం చరణ్, ప్రవీణ్, నరేందర్, అనిల్, సంతోష్, వినయ్, విశ్వతేజ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# వంతెనపై గుర్రపు డెక్క తొలగింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో గురువారం కురిసిన భారీ వర్షాలకు వాగు వంతెన పై భారీగా నిలిచి గుర్రపు డెక్క రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం రోజున గ్రామ కార్యదర్శి సరిత సమస్యను జోక్యం చేసుకొని జెసిబి సహాయంతో గుర్రపు డెక్కను తొల గించారు. ఈ సమస్యను ఎంపీడీవో ఒడెల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా స్వయంగా వంతెన పై పేరుకుపోయిన గుర్రపు డెక్క జెసిబి సహాయంతో తొలగించి రాకపోకలు కొనసాగించేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ కార్యదర్శి సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు

# కస్తూరి లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఇటీవల భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బిజెపి సీనియర్ నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ బాధ్యతను ఇచ్చిన ఇందూర్ ఎంపీ ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఆదిపెళ్లి మహేష్, బీజేపైయం నాయకులు రాగంశెట్టి సాయికృష్ణ, దమ్మ సంతోష్, తైదల ప్రశాంత్ , రమేష్ , ఈశ్వర్ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు

# విశ్వ శాంతి స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం హై స్కూల్లో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల



కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మాట్లాడుతూ వ్యావహారిక తెలుగు భాష కోసం ఉద్యమించి, తెలుగును అందరికీ దగ్గరచేసిన గిడుగు రామ మూర్తి పంతులు జయంతి(ఆగష్టు 29) సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని మన మాతృ భాష తల్లి లాంటిదని తల్లిని మరువకూడదు తెలుగు భాషను మరువకూడదని అన్నారు. తెలుగు ఆచార్యులు కలకుంట్ల నితిన్ కుమార్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగుభాషను కేవలం పండితులే కాకుండా సామాన్య ప్రజలకుకూడా దగ్గరయ్యేలా గిడుగు రామమూర్తి పంతులు కృషి చేశారని తెలిపారు. ఇతర భాషలను నేర్చుకుంటూనే తెలుగుభాష మీద కూడా పట్టు సాధించాలని విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు . తెలుగు భాష గొప్పతనంగురించి 5వ తరగతి విద్యార్థిని శ్రేయాంశి చక్కగా వివరించి అందరి అభినందనలు పొందింది. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగును బోధించే పూర్వ ప్రాథమిక, ప్రాథమిక ఆచార్యులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.డిగ్రీ కళాశాలలో.... తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జన్మదిన సందర్భంగా నిర్వహించారు. తెలుగు భాష యొక్క గొప్పదనం మానవుడు తన భావాలను భాష ద్వారానే ఎదుటి వ్యక్తులకు తెలపడం తన అవసరాలను తీర్చుకోవడం జరుగుతుంది. ప్రిన్సిపాల్ డాక్టర్ నడికట్ల సందీప్ తెలుగు భాషను ఉద్దేశించి పిల్లలకు విద్యాబోధన మాతృభాషలోనే చక్కగా అర్థమవుతుందని తెలుగు భాషలోనే నవరసాలను చూడగలమని తెలుపును ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని తెలుగు భాష యొక్క గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు


# తాళ్లచెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని తాళ్ల చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని తాళ్లచెరువును శుక్రవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్ రావు మంత్రిగా పనిచేసిన సమయంలో ఈ చెరువును అభివృద్ధి పరచడం కోసం 28 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొం దించామని, నిధుల సమస్యతో ఆ సమయంలో పనులు ముందుకు సాగలేదని ఆ తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ చెరువును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ చెరువు అభివృద్ధి కోసం మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం తగిన అంచనాలను రూపొందించాల్సిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,వసీమ్, లక్ష్మీనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానందచారి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సోదరుడు కవంపల్లి రాజేశం ఇటీవల మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం కరీం నగర్ లో జరిగిన ద్వాదశ దినకర్మ లో పాల్గొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరంతెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతి కార్యక్రమం ఉమ్మడి జిల్లా కేంద్రం అయిన కరీంనగర్ లో నిర్వహించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని సత్తయ్య చిత్రపటానికి పుష్పాంజలిఘటించారు

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్ శుక్రవారం ధ్యాన్చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు క్రీడాజ్యోతిని వెలిగించి ఊరే గింపుగా వీధుల్లో వెళ్లి వారం రోజులుగా జరిగినటువంటి క్రీడలకి ముగింపు పలికారు. క్రీడాపోటీలో విజేతలకు స్కూల్ కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సంద ర్భంగా పాఠశాల డైరెక్టర్ గట్ల ప్రకాష్ మాట్లాడుతూ ధ్యాన్చంద్ దేశానికి ఎంతో గొప్ప పేరు తెచ్చారని, వారి జీవితం, పోరాట పటిమ క్రీడాస్ఫూర్తి ప్రతి క్రీడాకారుని లోపల ఒక నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని, స్ఫూర్తి నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా విహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 18 వ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దేవునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వికలాంగుల వీణవంక మండల ఇంచార్జ్ వంతడుపుల సంపత్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరె కిరణ్, కండె మహేందర్, దాసారపు సమ్మయ్య, కండె సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో దెబ్బతిన్న కాల్వర్టులు





-వెల్దికి వెళ్లే ఆర్టీసీ బస్సు రెండు రోజులుగా బంద్

-ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండలంలో గత రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల రహదారులు, కాల్వర్టులు పూర్తిగా దెబ్బతినడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మానకొండూరు నుండి వెల్ది గ్రామ సరిహద్దులో గల ప్రధాన రహదారిపై ఉన్న 6 కాల్వార్టులు పూర్తిగా దంసమై ప్రమాదకరంగా మారాయి. కురిసిన భారీ వర్షాలకు పైనుండి వరద నీరు లోతట్టు ప్రాంతాలైన వెల్ది, లక్ష్మీపూర్, రంగపేట గ్రామాల పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగి రైతులకు భారీ నష్టం చేకూరిందన్నారు. వెల్ది గ్రామంలో నుండి లక్ష్మీపూర్, వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న ఎనిమిది కాల్వర్టు లు దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. 48 గంటలు గడిచిన పంట పొలాలు నీటిలోనే మునిగే ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు రోడ్లు, కాల్వార్టు పూర్తిగా దెబ్బతినడంతో కరీంనగర్ నుండి వేగురుపల్లి కి వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలు రెండు రోజులుగా వెల్ది గ్రామానికి బస్సు వెళ్లకుండా ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. వెల్ది కి రెండు రోజులుగా ఆర్టీసీ బస్ రాకపోవడంతో ప్రతిరోజు పట్టణానికి వెళ్లే లింగాపూర్, జగ్గయ్యపల్లి, శ్రీనివాస్ నగర్, వెల్ది గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దెబ్బతిన్న రహదారులను, కాల్వర్టు లను సంబంధిత అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రానున్న భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు కోరారు.

-ప్రభాతవార్త ముందే చెప్పింది

-అసంపూర్తిగా కాల్వార్టుల నిర్మాణ పనులు ..

-పట్టించుకోని అధికారులు..

మానకొండూర్ ,ప్రభాతవార్త: మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి అయిన వెల్ది గ్రామ సరిహద్దులలో ఉన్న రెండు కాల్వర్టు లను సంబంధిత కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిర్మాణ పనులు చేపట్టారని, లేదంటే పెను ప్రమాదం జరగనుందని , అధికారులకు జులై 25న ప్రభాత వార్త దినపత్రికలో శీర్షిక ద్వారా ముందే చెప్పడం జరిగింది. ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందే స్పందించి ఉంటే నేడు పలు గ్రామాల ప్రజలు ఇంతటి ఇబ్బందులు ఎదుర్కొనే సమస్య ఉండేది కాదు. ప్రజా సమస్యలపై ప్రభాతవార్త అందిస్తున్న సేవల పట్ల ప్రభాతవార్త యజమాన్యాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## లింగాపూర్‌లో యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలో లింగాపూర్ గ్రామంలో గాలి పెల్లి ఆంజనేయులు అనే యువకుడు గురువారం వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. శుక్రవారం గ్రామ యువత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

మహాత్మ జ్యోతిబాపూలే జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మహాత్మ జ్యోతిబాపూలే జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గన్నేరువరం పాఠశాల ను శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జాయింట్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను కలిసి మాట్లాడుతూ ఫుడ్, వసతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# సంక్షేమ బోర్డు కోసం సంఘటితం కావాలి

-హమాలీ కార్మికుల ఐక్యతే సంక్షేమ బోర్డుకు పునాది

-తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, అన్నేడి వెంకటరెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త

హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటుకై కార్మికులు సంఘటితం కావాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, ఏ. వెంకట్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే గుడ్ షెడ్ హమాలీల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జంగా సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కార్మిక క్షేత్రమైన పెద్దపల్లి జిల్లాలో వేల సంఖ్యలో హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని కార్మికులకు భద్రత, భరోసా, కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, హమాలీలకు గుర్తింపు కార్డులు ఇచ్చి భద్రత భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సమయంలో కూడా ఆయన వెంట పాదయాత్రలో లక్షలాదిమంది హమాలీ కార్మికులు పాల్గొన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్ఫాం గిగ్ కార్మికులకు బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, కానీ హమాలీల వెల్ఫేర్ బోర్డు మాట మాత్రం మరిచిపోయారని కాంగ్రెస్



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలీల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా హమాలీల పక్షాన తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ గా హమాలీ బోర్డ్ సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ ప్రతి జిల్లాలో మహా సభలు, సమావేశాలు నిర్వహిస్తూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తూ మెమోరాండాలు అందజేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వచ్చే నెలలో పెద్ద ఎత్తున జిల్లా మహా సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్, కామ భూమన్న, కొమ్ము మధు, కీసరి సదయ్య, చంద్రయ్య, బండారి రమేష్, కొమ్ము సందీప్, తిరుపతి, రవి, అంబటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించిన హోంగార్డు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



విధి నిర్వహణలో ఉన్న పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉదయం కరీంనగర్ మార్కెట్‌లో ఒక వ్యక్తి పోగొట్టుకున్న పర్సు ను తిరిగి అప్పగించి తమ నిజాయితీని నిరూపించుకున్నారు. మార్కెట్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎ. నర్సయ్యకు ఒక పర్సు దొరికింది. దానిని పరిశీలించగా, అందులో రూ. 6500 నగదు, 8 వ్యక్తిగత బ్యాంక్ కార్డులు ఉన్నాయి. కార్డులపై ఉన్న వివరాల ఆధారంగా అది మానుకొండూరు మండలం, గంగిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిదిగా గుర్తించారు. అనంతరం, ట్రాఫిక్ ఎస్సై సురేష్ సమక్షంలో ఆ పర్సు ను దాని యజమానికి సురక్షితంగా అందజేశారు. పోలీసుల నిజాయితీ, అంకితభావం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## యూరియా కోసం రాజీవ్ రహదారిపై రైతుల ధర్నా

న-భారీగా నిలిచిపోయిన వాహనాలు

తిమ్మాపూర్ , ప్రభాత వార్త:



గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లి స్టేజీ రాజీవ్ రహదారిపై శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ సెంటర్‌కు యూరియా వస్తుందని సమాచారం మేరకు రైతులు సెంటర్ ముందు ఉదయం నుండి పడిగాపులు కాచారు. కానీ యూరియా రాకపోవడంతో రైతులకు ఓపిక నశించి రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. రైతుల ధర్నా తో రహదారిపై వాహనాలు పెద్ద సంఖ్యలో రాజీవ్ రహదారిపై నిలిచి పోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

## రెండు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెండు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. పెద్దపల్లి అమర్ నగర్‌లోని రెండు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ వరుణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి వ్యవసాయాధికారి అలివేణి తనిఖీలు చేపట్టారు. యూరియా నిల్వలు, అమకాలపై తనిఖీలు నిర్వహించారు. యూరియా నిల్వలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు.

## తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సలహా కమిటీ సభ్యునిగా హన్మండ్ల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సలహా కమిటీ సభ్యునిగా శ్రీనిధి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎండి 320 (2024-25) మల్టీపుల్ కౌన్సిల్ ఛైర్మన్ హన్మండ్ల రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనను సలహా కమిటీ సభ్యునిగా నియమించినందుకు హన్మండ్ల రాజిరెడ్డి తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏపి జితేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, ట్రెజరర్ డి.సతీష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్లక్ష్యం తగదు

## జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం తగదని,వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలందించాలని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి బిఎస్ లత అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ వహించాలని,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.అలాగే హాస్పిటల్ కి వచ్చే రోగుల వివరాలు అడిగి తెలుసుకుని, కిచెన్ రూమ్ సందర్శించి,చేస్తున్న వంటలను పరిశీలించారు.నూతనంగా నిర్మాణంలో ఉన్న సామాజిక వైద్యశాల భవనాన్ని సందర్శించి,పనులు ఎంతవరకు వచ్చాయో ఆసుపత్రి సూపరిం



టెండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, ఆర్డిఓ ఎన్.శ్రీనివాస్, డాక్టర్ అమరేశ్వర్,ఆర్ ఐ ఉమేష్, మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి , వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎస్ రద్దుకై ఎమ్మెల్యే కు వినతి

### -అసెంబ్లీలో తమ సమస్యను విన్నవించాలని ఉపాధ్యాయుల విన్నపం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల నూతన పెన్షన్ (సిపిఎస్)విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని,ఈవిషయమై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తమసమస్యను విన్నవించాలని పిఆర్టియు ఉపాధ్యాయులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కంటే చాలా తక్కువ పెన్షన్ వస్తుందని,వృద్ధాప్యంలో ఆర్థికభద్రత,స్థిరత్వం లేకుండా పోతుందని తెలిపారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో నూతన పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగావున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ వెంటనే అమలుచేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే సంజయ్ ను కోరారు. రాష్ట్ర అత్యున్నత వేదిక అసెంబ్లీలో చర్చలో భాగస్వాములై కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయించి,ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిఆర్టియు మెటుపల్లి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంగాప్రసాద్,అశోక్, బాలకిషన్,వెంకటేశ్వరరావు,కోరుట్ల మండల అధ్యక్షుడు వాజిద్,రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య,బండి సుధాకర్, నాగరాజు,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్‌లో ఉచిత కంటి శిబిరం లయన్స్ క్లబ్ మెట్‌పల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శిబిరం.శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ దవఖానవద్దు మెట్పల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు ప్రతి ఒక్కరికి కంటి చూపులు ప్రసాదించాలని మంచి సంకల్పంతో మీరు నిర్వహిస్తున్న ప్రోగ్రాంను మా మండల ప్రజల తరపున మరియు మేము అందరి తరపున మీకు అభినందనలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలోజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, నల్ల రాజన్న, పుండ్ర శ్రీనివాస్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, రాఘవాలు, కోటగిరి ఆనంద్ గౌడ్,ఎర్ర భూమయ్య, మట్ల సోమయ్య, రొండ్ల రాజారెడ్డి, అంతడుపుల నర్సయ్య, సుద్దపెల్లి, మల్లయ్య, బండారి రమేష్, ఒడ్డె నర్సయ్య, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ జి గార్డెన్స్ కళ్యాణమండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని ఎల్ జి గార్డెన్స్ కళ్యాణమండపంలో గణేష్ నగర్ రెసిడెన్షియల్ సంక్షేమ మండలి వారు గణేష్ నగర్ లోని అన్ని కుటుంబాల వారు ఏకమై గత 12 సంవత్సరాలుగా ఒకే ఒక గణపతి విగ్రహాన్ని స్థాపించి పూజలు జరపడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఎప్పటి మాదిరిగా ఎల్జి గార్డెన్స్ లో గణేశుని స్థాపించి ఈరోజు మూడవ రోజు కుంకుమ పూజలు చేశారు. అర్చకులు సురేష్ శర్మ కార్యక్రమం క్రతువు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఈనాటి కార్యక్రమంలో గణేష్ నగర్ సంక్షేమ మండలి గౌరవాధ్యక్షుడు చెన్నమనేని సంతోష్ రావు అధ్యక్షుడు ఎన్నాల్ల రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి యల్. జి. గార్డెన్స్ అధినేత కొక్కుల రమేష్, ప్రధాన కార్యదర్శి కముటాల రవీందర్, ముదుగంటి సంతోష్ రెడ్డి, మిడిదొడ్డి సతీష్, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, మహిళలు గణేష్ నగర్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గానకోకిల 33వ వార్షికోత్సవం

### -20 మందికి నంది పురస్కారాలు ప్రధానం

### -సెప్టెంబర్ 4న కార్యక్రమం : అధ్యక్షులు మాన్యం రవికుమార్ వెల్లడి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

వివిధ రంగాల్లో అనుభవమున్న ఎందరో కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన గానకోకిల కళానికేతన్ 33 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధ్యక్షులు మాన్యం రవికుమార్ తెలిపారు.సెప్టెంబర్ 4 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ (టౌన్ హాల్ )లో సాయంత్రం 6 గంటలకు 33 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు.వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 20 మంది కళాకారులూ, సామాజిక వేత్తలకు "నంది"పురస్కారాలు అందిస్తున్నట్లు జగిత్యాలలో శుక్రవారం రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ లు వెల్లడించారు.ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణతో పాటు పలువురు హాజరవుతున్నారని తెలిపారు.గానకోకిల కళా నికేతన్ సంస్థ నేపథ్యం...1993లో ఇప్పటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ సారథ్యంలో ఆయన మిత్రులైన ఎలగందుల రవి, స్వర్గీయ మచ్చ రవి,మామిడిపెల్లి అర్జున్,జంగిలి గోపి, మాన్యం రవికుమార్,తదితరులతో కలిసి "గానకోకిల కళా నికేతన్" అనేసంస్థను ఏర్పాటు చేసి, ఎల్.రమణ ను గౌరవ అధ్యక్షులుగా నియమించారు.మొదట్లో గ్రామీణ నేపథ్యంలో సాగే పల్లె పదాల అల్లికలో జానపద గీతాలతో ఆడియో క్యాసెట్ రిలీజు చేయగా ఆ పాటలకు మంచి రెస్పాన్స్ రాగా వేల క్యాసెట్లు అమ్ముడుపోయాయి.ఈ కళ సంస్థ నుండి వెలువడిన "ఆరేడు కొట్టంగా మరదలా, మరదలా... బీడీలు చుట్టంగా మరదలా,మరదలా"...అంటూ సాగే జానపద గీతం ఏ పల్లెలో చూసిన వినపడిందంటే ఆ పాట అప్పట్లో ఎంత ప్రాచుర్యం పొందిందో అర్థమవుతోంది.ఈ పాటతోనే గానకోకిల కళా నికేతన్ సంస్థ అప్పటి జగిత్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం పేరు మారు మరోగిందని చెప్పవచ్చు.

## ఆఖరి మజిలీ యాత్రకు సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ కాజీపల్లి గ్రామానికి చెందిన 70 సంవత్సరాల వృద్ధురాలు జిమ్మిడి రాజమ్మ శుక్రవారం మరణించింది. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు మరవలేనివని స్థానికులు కొనియాడారు. జిమ్మిడి రాజమ్మ ఆర్థిక పరిస్థితులు తెలిపి సహాయం కోరగానే వెంటనే స్పందించిన మడిపెల్లి మల్లేష్‌కు, ఫౌండేషన్ సభ్యులందరికీ రాజమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఎర్దండి, కోమటి కొండాపూర్ గ్రామాలలో నీట మునిగిన వరి, మొక్కజొన్న, పసుపు తదితర పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు. ఎస్సారెస్పీ నుంచి గోదావరి నదిలో వస్తున్న వరద ఉధృతి కి కొండాపూర్, ఎర్దండి గ్రామంలోని వివిధ వాగులు గోదారి నదిలో కి వెళ్లకుండా ఆ ఉధృతికి పంట పొలాలలో నీరు నిలువ చేరింది. అందువల్ల దాదాపు 500 ఎకరాలలో పంట పొలాలలో నీరు చేరడం జరిగింది. ఆయా పంట పొలాలని గ్రామ రైతులతో కలిసి పరిశీలించి, ప్రాథమికంగ 500 ఎకరాలుగా ఉన్నట్లుగా అంచనా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోరిగాం రాజు, ఏఈఓ రవళిక, సాయి కృప, రైతులు పాల్గొన్నారు.

## వార్షిక క్రీడలను ప్రారంభించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడలను శుక్రవారం సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, పర్సనల్ మేనేజర్ శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న జిపి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు29, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 12 మండలాల పరిధిలో 260 గ్రామ పంచాయతీ లలోని 2268 వార్డులలో 3,52,134 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని, ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా



ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2268 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని తెలిపారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. 600 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా లో ఎక్కడైనా అదనపు పోలింగ్ కేంద్రం అవసరమంటే వివరాలు అందిస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి నరేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## కేటీఆర్ విమర్శలు మానుకోవాలి

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29, ప్రభాత వార్త:



ఎల్లారెడ్డిపేట మండలం సింగసముద్రం సందర్శించిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ శుక్రవారం కేటీఆర్ చేస్తున్న విమర్శలు మానుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగసముద్రం పరిధిలోని ఏడు గ్రామాలలో 2500 ఎకరాల భూమికి జీవనాధారంగా ఉందన్నారు పూర్తిస్థాయి నీటిమట్టం రావడంతో అలుగులు పారుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించడం జరిగిందన్నారు గంభీరావుపేట మండలంలోని నర్మాలలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు గతంలో 15 సంవత్సరాలు అధికారంలో ఉండి తొమ్మిదవ ప్యాకేజీ పను లను పూర్తి చేయలేని అసమర్థ ఎమ్మెల్యేగా మిగిలిపోవడం జరిగిందన్నారు నర్మాలప్రాజెక్టు కింద లింగన్నపేట వద్ద బ్రిడ్జిలు కట్టక ఈ ఇబ్బందికరమైన పరిస్థితులు దాపురించాయని అన్నారు ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేస్తూ ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రిని విమర్శించడం అదేపనిగా పెట్టుకోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాలం పుష్కలంగా అవుతుందని గత రెండు సంవత్సరాల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సింగసముద్రానికి హారతినిచ్చి పూలు జల్లి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మాజీ సర్పంచులు కొండాపురం బాల్ రెడ్డి పడిగెల రవీందర్ నాయకులు లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి చెన్ని బాబు. కల్లూరి బాపురెడ్డి మెండె శ్రీనివాస్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ అంతర్పుల గోపాల్ గుర్రం రాములు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి జజ్జరి దేవేందర్ వెంకటేష్ గౌడ్ గంట రమేష్ అందె బాలయ్య మైబు రామ్ చందర్. తదితరులు పాల్గొన్నారు.

## విమర్శించే బుద్ధి మానుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీని విమర్శించే బుద్ధి కేటీఆర్ మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హితువు పలికారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అధ్యక్షతన శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నర్మాలలో కేటీఆర్ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. వరద ఉధృతికి ఎగువ మనేరు పొంగిపొర్లి వరద మధ్యలో ఐదుగురు రైతులు చిక్కుకొని అవస్థలు పడితే ప్రాంత శాసనసభ సభ్యుడిగా గెలుపొందిన కేటీఆర్ ఆలస్యంగా వచ్చి రాజకీయ విషయాలు ప్రస్తావించడం సిగ్గుచేటు అన్నారు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెను వెంటనే స్పందించి హెలిక్యాప్టర్ ద్వారా వాగు మధ్యలో చిక్కుక పోయిన ఐదుగురు రైతులను రక్షి ంచి తన కాన్వాయిలో సిరిసిల్ల ఆస్పత్రిలో చికిత్స చేయించి వారి స్వగ్రామమైన నర్మాల గ్రామంలోని ఇంటిలోకి దిగబెట్టారని గుర్తు చేశారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నది ప్రవాహంలో కొట్టుకపోయిన నాగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మానేరు సంఘటనలో అందరూ శోకసముద్రంలో ఉండగా కేటీఆర్ మాత్రం రాజకీయం ప్రస్తావించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా పార్టీపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయంలోనేలింగన్నపేటగంభీరావుపేట నదిపై ఉన్న వంతెన మీ ఆధ్వర్యంలోనే కూల్చివేసిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్ల హనుమాన్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్ ఎడ బోయిన ప్రభాకర్, రాజనర్సు, పార్టీ సోషల్ మీడియా శంకర్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్, ప్రవీణ్, రాజశేఖర్, నాంపల్లి, నర్సయ్య, రామచంద్రారెడ్డి, ప్రసాద్ రావు, మల్లయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గాలిపల్లిలో యూరియా కోసం రైతుల పాట్లు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని గాలిపెల్లిలో ఉదయం 9 గంటల నుండే రైతులు యూరియా కోసం క్యూ లైన్ లోశుక్రవారం నిలబడ్డారు. డి సి ఎమ్ ఎస్ నిర్వాహకులు రైతుకు ఒక్కంటికి ఒక్క బస్తా మాత్రమే అని చెప్పడముతో రైతులు ఆవేశానికి గురి అయ్యారు. గొడవకు దిగారు. పోలీస్ పహారా లో యూరియా పంపిణీ చేశారు. సీజన్ కావడముతో అనుకున్న మొత్తములో యూరియా సరఫరా చేయాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి


ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలనీ ఎస్ టియు జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ పేర్కొన్నారు. సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలములోని వెంకట్రావు పల్లె పాఠశాలను సందర్శించారు. అనంతరం ఎస్ టి యు మండల శాఖను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షులుగా అరుకుటి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రవిందర్ రెడ్డి, తిరుమల్, రాజ్ కుమార్, కోశాధికారిగా బి. సురేష్ సభ్యులుగా శ్రీనివాస్, సుల్తానా, మహిళ ఉపాధ్యక్షులుగా పద్మజ, అరుణకుమారి, జిల్లా కార్యదర్శిగా జి. శ్రీనివాస్, కె. రమేష్, అఖ్తర్, దేవేందర్ ఎన్నికయ్యారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట ఆగష్టు 29, ప్రభాతవార్త:



తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యా యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ మిట్టపల్లి లక్ష్మీ నారాయణ ఏ వో పద్మావతి, ఇంచార్జ్ స్వామి, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఖాళీ ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు


గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్ లో ఆరు నుండి పదవ తరగతి వరకు మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశం పొందడానికి సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు అడ్మిషన్లు పొందవచ్చునని కోరారు. ఇట్టి అవకాశాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.


## సింగసముద్రం పరవళ్ళు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం సముద్ర లింగాపురం సింగసముద్రం పూర్తి స్థాయిలో నుండి శుక్రవారం పరవళ్ళు తొక్కుతుంది. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించి తద్వారా వచ్చిన వరద నీరు, గోరంటాల లోతు వాగు ద్వారా వచ్చిన వరద నీటితో సింగసముద్రం పూర్తిస్థాయిలో నిండింది. సముద్రం మత్తడి పైనుంచి పరవళ్ళు తొక్కుతుంది. సింగసముద్రం పూర్తిస్థాయిలో నిండి పరవళ్ళు తొక్కుతుందని తెలియడంతో ప్రాంత సందర్శకులు అక్కడికి వెళ్లి వీక్షి స్తున్నారు.



# మెరుగైన సదుపాయాలు కల్పించాలి





## గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామాలలో మెర్గైన సదుపాయాలు కల్పించడానికి అంచనాలు వేసి పంపించాలని సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అలుగు వర్షిని పేర్కొన్నారు జగిత్యాల జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికై మౌళిక సదుపాయాల కల్పనకు సమీక్షా సమావేశం నిర్వహించిన గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని శుక్రవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ, జగిత్యాల ఆధ్వర్యములో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి శ్రీమతి అలగు వర్షిని అధ్యక్షతన జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పనకు జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా, మండలాల వారిగా విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజ్ , మొదలైన అంశాల వారిగా ఉన్నటువంటి వసతులు, వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు పరిశీలించినారు. అలాగే గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసందానం లేని రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణము, పాఠశాలలలో తరగతి గదులు, వంట గది మరియు టాయ్ లెట్స్ నిర్మాణము, అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము, కమ్యూనిటి భవనములు, మహిళాశక్తి భవనములు, విద్యుత్, వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, పశువైద్య శాలల నిర్మాణము, లైబ్రరీలు, బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌళిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81.00 కోట్లు అంచనాలను సమీక్షి ంచి, అంశాల వారిగా వాటి కాలసిన నిధులను మంజూరి చేయడం జరుగుతుందని తెలిపినారు. ఇంకా మెరుగైన సదుపాయాల కోసం కావలసిన ప్రణాళికలను తయారు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌కి సూచించినారు. ఇట్టి సమావేశములో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లతా, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ , బి, జగిత్యాల, ఆర్డిఓ కోరుట్ల, ఆర్డిఓ మెట్ పల్లి, డిఆర్‌డిఓ ,జగిత్యాల జిల్లా వైద్యాధికారి జగిత్యాల వివిధ శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీర్పూర్ కెనాల్ గండి ప్రాంతం పరిశీలించిన జీవన్ రెడ్డి

బీర్‌పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో వర్షాల వలన ఇబ్బందులు ఎదురవుతున్న ప్రాంతాలను వరద తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి కార్యకర్తల తో కలిసి సందర్శించి పరిశీలించారు. బీర్పూర్ గ్రామంలో రోళ్లవాగు మేన్ కెనాల్ గండి పడడంతో కెనాల్ పరిశీలించారు. కమ్మనూరు కలమడుగు బ్రిడ్జి వద్ద వరద తీవ్రత ఎక్కువగా ఉందని తెలుసుకొని బ్రిడ్జి వద్ద వరద తీవ్రతను పరిశీలించారు. ఎస్ ఆర్ ఎస్ పి 5 లక్షల 25 వేల క్యూసెక్కులు కడెం 30,000 పైన క్యూసెక్కులు ఎల్లంపల్లి చేరేవరకు 7 వేల క్యూసెక్కుల పైన విడుదల చేశారని తెలిపారు. ఫోన్ లో ఖానాపూర్ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ...వరద తీవ్రత ఎక్కువగా ఉంది కానీ అదృష్టవశాత్తు ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదు అని అన్నారు. ముఖ్యంగా పత్తి రైతులకు నష్టం జరుగుతుంది ఎక్కడ అయిన పత్తి రైతులు నష్టపోయినట్టు అయితే పంట వ్యయాన్ని అంచన వేసి ప్రభుత్వం తరపున నష్టపరిహారాన్ని అందించే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలమడుగు గ్రామ ప్రజలు నాయకులు జీవన్ రెడ్డి కి ఆత్మీయ సన్మానం చేశారు ఆనాడు కలమడుగు బ్రిడ్జి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగిందని బ్రిడ్జ్ నిర్మాణం మీతోనే సాధ్యమైందని ఖానాపూర్ జగిత్యాల రాకపోకలు కలవడంతో సౌకర్యాలు పెరిగాయని గ్రామ ప్రజలు



మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. జీవన్ రెడ్డి ప్రజలతో తెలుపుతూ నా జీవితంలో కలమడుగు కమ్మనూరు , బోర్నపల్లి వంతెనలతో పాటు మిగిలి పోయిన బాధనకుర్తి వంతెన బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేసే అవకాశం దక్కడం సంతోషాన్ని చేకూర్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గుడిసె జితేందర్ యాదవ్, రమేష్ లు, సాంగపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట శ్రీనివాస్, యువజన నాయకులు మల్లారెడ్డి, భూమేష్, అభిలాష్, జాడి నగేష్, మొండయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 52 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షలు 43 మందికి కల్యాణ లక్ష్మి శ్రీ పథకం ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువ గల చెక్కులను అర్బన్ మండలం జగిత్యాల పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను 89 మందికి కళ్యాణ లక్ష్మీ శ్రీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 89 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్లో శుక్రవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ ఎమ్మార్వో రామ్మోహన్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ జడ్పీటీసీ లు ఎల్లారెడ్డి పెండెం రాములు మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ సీనియర్ నాయకులు కొలుగురి దామోదర్ రావు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ సురేందర్ రావు బాల ముకుందం బాలే శంకర్ నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ నాయకులు యూత్ నాయకులు మహిళలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## లలితామాత ఆలయంలో

## గణనాధునికి 108 భోగాలతో పూజ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం పొలాసలో జిల్లాలోనే 108 శ్రీ చక్రాలతో కొలువై ఉన్న లలితా మాత అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం మహిళలు శ్రీ లలితామాత సహస్ర నామ పారాయణం చేయడంతోపాటు శ్రీ చక్రాలకు కుంకుమ పూజ నిర్వహిస్తుంటారు 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాతా దేవాలయంలో నెలకొల్పిన గణపతికి మూడవ రోజు మాతలు 108 బోగాలు సమర్పించి ప్రత్యేక పూజలతోపాటు ఉదయం 10 గంటల నుండి శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం మణిద్వీప వర్ణన పారాయణం 11 గంటలకు కుంకుమ అర్చన చేసి భక్తులకు నక్షత్ర హారతి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ లలితా మాత దేవాలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్యలు ట్రస్ట్ సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు పాంపట్టి సులోచన ఉటూరి కళ్యాణి మార రాజేశం ఆడెపు వనజ ఉటూరి అర్చన ప్రసన్న పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లామండల కేంద్రంలో వివిధ యువత ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహ మండపాలను చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొడిమ్యాల మండలంలో ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయకుని నవరాత్రులు నిర్వహించడంలో యువత చూపుతున్న ప్రత్యేక చొరవ ప్రశంసనీయమైనదని అన్నారు. లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, కొండగట్టు ఉత్సవ కమిటీ సభ్యులు కొండూరి రాజేష్, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసీ జామల్పూరి రాజేశ్వరి రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, ప్రసాద్, గోల్కొండ రాజు, గుడి రమణ, సాయి, రంజిత్, నిఖిల్, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో సర్టిఫికెట్స్ పంపిణీ

జగిత్యాల ప్రభాత వార్త:



విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న పలువురికి విశ్వ హిందూ పరిషత్ క్షేత్రస్థాయి సంఘటన మంత్రి గుమ్మల్ల సత్యం శుక్రవారం సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ రాజేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన పద్మాకర్ జగిత్యాల నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ నగర సేవా ప్రముఖ రాజేంద్రప్రసాద్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ నగర కార్యదర్శి ఎదురుగట్ల పరంధాము, అనుపురం శ్రీధర్ బజారగ్దల్ ప్రముక్ పాదం మహేందర్ కుట్టు మిషన్ శిక్షకురాలు కళావతి మరియు కుట్టు మిషన్ శిక్షకులు పాల్గొన్నారు

# మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సకలెక్టర్ పమేలా సత్పతి

**మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సకలెక్టర్ పమేలా సత్పతి**

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మండలంలోని వంకాయగూడెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి అంగన్వాడి చిన్నారులు పూల మొక్కలతో ఆహ్వానించారు. అనంతరం విఘ్నేశ్వరుని పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు.మూడు నుంచి ఆరుసంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీలకు పంపించాలని సూచించారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ సేవలను వినియోగించు కోవాలన్నారు. బీపీ,షుగర్ వంటి వ్యాధుల కు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు.ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు.అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల



ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమోదు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు.ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని,అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు.శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించ గలుగుతున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపిఓనరేందర్, డిఎంహెచ్వో వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, సిడిపిఓ శ్రీమతి, వైద్యాధికారిడాక్టర్ శ్రవణ్ కుమార్, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడీ ఆయాలు, ఆశ వర్కర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీ ల అభివృద్ధి

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మహాత్మా నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు నిధులు కేటాయించలడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలల్లో నిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణంతో పాటుగా ఇండ్ల నిర్మాణం లో కూడా నిధులు కేటాయించేది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్రప్రభుత్వమే నని తెలిపారు.తిమ్మాపూర్ మండలం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.అధికార వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు. రైతులకు యూరియా అందించడం లో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు.ప్రొద్దంతా వరుసలో నిలబడ్డాగానీ ఒక్కరికి రెండు కంటే యూరియా అందివ్వలేనందుకు కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలని ఆరోపించారు.పాఠశాల ల్లో సంఖ్య ను పెంచే ఉద్దేశ్యతో మండలంలోని 11 జడ్పి పాఠశాలల్లో



ఎస్సెస్సి చదువుతున్న 678 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మండలశాఖ తరపున ధన్యవాదములు తెలిపారు.సెప్టెంబర్ 3 న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి తప్పనిసరిగా ఆపేక్షితులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ప్రభారీ నరహరి లక్ష్మారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ ఎంపిటీసి ఎడ్ల జోగిరెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,తమ్మనవేణి ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య యాదవ్,పడాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి,దుర్సెట్టి అజయ్, ప్రేంచంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రవేట్ ఫర్టిలైజర్ షాపుల్లో రైతుల దోపిడి

**-ఒక్క యూరియా బస్తా రూ.325 , విక్రయంపొటాష్, యూరియా కు లింకు**

**మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎక్కడ..?**

**మానకొండూర్,ప్రభాతవార్త:**



మండలంలోని రైతులకు సొసైటీలో యూరియా బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతుల అవసరాలను ఆసరాచేసుకుని మండలంలోని ప్రవేట్ ఫర్టిలైజర్‌షాప్స్ యజమానులు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను నిలువుదోపిడీ చేపడుతున్న సంబంధిత మండలం వ్యవసా య శాఖ అధికారులు ఉంటే ఎక్కడ..? రైతులను దోపిడీ చేస్తూ ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులో ఇష్టరాజ్యంగా కొనసాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని పలుగ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం మాన కొండూర్ మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామ బస్టాండ్ నుండి యాదవ నగర్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ ప్రైవేటు ఫర్టిలైజర్, పెస్టి సైడ్స్ షాపులో ఒక్క యూరియా బస్తా రూ.325 లకు ధరలకు విక్రయిస్తూ దోచుకుంటున్నారు.అంతేకాకుండా విక్రయించిన బస్తాలకు రసీదు రైతులకు ఇవ్వడం లేదు. మండలంలోని వివిధ గ్రామాలలో,మండల కేంద్రంలో ఉన్న ప్రవేట్ ఫర్టిలైజర్ షాపుల్లో రైతులను దర్జాగా దోపిడి చేస్తున్న ప్రవేట్ షాప్ యజమానులపై సంబంధిత మండల వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మండలంలో ని రైతు సొసైటీలో ఒక్క యూరియా బస్తా రూ.270 లకు అందజేస్తున్నారు.మండలంలో యూరియా కొరతను ప్రవేట్ ఫర్టిలైజర్ షాప్ యజమాన్యులు అదునుగా చూసుకొని రైతుల అవసరాలను ఆసరా చేసుకుని ఒక్కో బస్తాపైరూ.55 అదనంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పొటాష్ బస్తా తీసుకుంటేనే యూరియా బస్తాలను విక్రయిస్తామని లేదంటే అమ్మడంకుదరదు అంటున్నారు.రైతుల కష్టాలను అర్థం చేసుకుని ఇప్పటికైనా జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులుస్పందించి ఫర్టిలైజర్ షాపుల రైతుల దోపిడీని అరికట్టాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.


## మన్నెంపల్లి లో కుంకుమ పూజ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



తిమ్మాపూర్ మండల పరిధిలోని మన్నెంపల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద గల శ్రీ విఘ్నేశ్వర యూత్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు గణేశుని మండపంలో శుక్రవారం పూరోహితులు శ్రీనివాసచారి ఆధ్వర్యంలో కుంకుమ పూజా చేశారు.గ్రామంలోని మహిళలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యులు కుంకుమ పూజకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సదయ్య గౌడ్,బినపెల్లి సంపత్ , బినపెల్లి రాజు , బినపెల్లి రాకేష్, కొలిపాక రాజు ,కొలిపాక అరవింద్ ,తునికి రాకేష్,బినపెల్లి అజయ్ , కొలిపాక సాయికిరణ్ , కందుకూరి రోహన్ ,కొలిపాక అఖిల్,సుధగోని బబ్లూ, కొలిపాక గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన చెల్మెడ రాజేశ్వర్ రావు

**మానకొండూర్,ప్రభాతవార్త:**



జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కరీంనగర్ వాల్మీకి నగర్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని, వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజేశం చిత్రపటానికి రాజేశ్వర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు.

## పారమితలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



కరీంనగర్ పట్టణంలోని పారమిత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మేజర్ ద్యానచంద్ జన్మదినోత్సవసందర్భంగా పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రధానోపాద్యాయులు, సమన్వయకర్తలు, పి.ఇ.టి.లు మేజర్ ద్యానచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు.అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు.ఈసందర్భంగా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులచే క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెలిగించారు.పాఠశాల లోఏర్పాటు చేసిన వివిధ క్రీడా కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు,రాష్ట్ర,జాతీయ క్రీడాకారులకు మిత్రులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, వినోద్ రావు, రాకేష్, టి.యస్వి.రమణ వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాద్యాయుడు ప్రశాంత్, బాలాజీ,గోపీకృష్ణ,శ్రీకర్,శర్మిష్ట, కవిత ప్రసాద్ సమన్వయ కర్తలు,ఉపాద్యాయులు,పిఇటి లు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా దండు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియాకో కోఆర్డినేటర్ గా దండు చిరు సాయి నియామకమయ్యారు.ఈ సందర్భంగా దండు చిరు సాయి కుమార్ మాట్లాడారు.మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమకానికి కృషిచేసిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి,మొలంగూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల సంతోష్ కుమార్, నాయకులకు, చిరు సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# సురవరం మృతికి..
## మావోయిస్టు రాష్ట్ర కమిటీ నివాళులు..

అధికార ప్రతినిధి జగన్..


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన
జగన్
అధికార ప్రతినిధి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తాను నమ్మిన సిద్ధాంతాలతో అణగారిన ప్రజల పక్షాన నిలబడి కార్మిక, రైతాంగ, విద్యార్థి ఉద్యమాలలో జీవితాంతం ఆహర్నిశలు శ్రమించిన సిపిఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికంగా మనముందు లేడనే సమాచారం మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆయనకు విప్లవ జోహార్లు తెలుపుతుందని ఆయన కుటుంబానికి సిపిఐ పార్టీ శ్రేణులకు సానుభూతిని తెలియజేస్తున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం విలేకరులకు పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా వరకు సమసమాజ నిర్మాణం కోసం తాను ఎంచుకున్న మార్గంలో అహర్నిశలు శ్రమించాడని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి స్వాభావికంగా సౌమ్యుడు, వివాదాలకు అతీతంగా తన రాజకీయ కార్యచరణను కడదాక కొన సాగించాడని పేర్కొన్నారు. దేశంలో బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు విధానాలు ప్రమాదంగా మారిన ఈ తరుణంలో సురవరం సుధాకర్ రెడ్డి అమరత్వం బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాద వ్యతిరేక ప్రజాస్వామ్య ఐక్య ఉద్యమాలకు వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని ప్రజా ఉద్యమాలకు అహర్నిశలు శ్రమించిన కామ్రేడ్ సుధాకర్‌రెడ్డికి మావోయిస్టు పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు మావోయిస్టు నేత జగన్ తన లేఖలో వివరించారు.




# హుజురాబాద్ డివిజన్ కమిటీ స్వేరోస్ అధ్యక్షునిగా.. రాజేష్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వేరోస్ సంస్థ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు జరుగుతుండగా, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డిజిపి స్వేరోస్ ఫౌండర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం హుజురాబాద్ డివిజన్ కమిటీని స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ గడప రాజు, స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్ కమిటీని నియామకం చేయడం జరిగింది. గౌరవ డివిజన్ అధ్యక్షులుగా ఎనుగు మహిపాల్‌రెడ్డి, గౌరవ సలహాదారుగా నవీన్, డివిజన్ అధ్యక్షునిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, ఉపాధ్యక్షులుగా చంద్ర, ప్రదీప్, అధికార ప్రతినిధిగా కీర్తి, జాయింట్ సెక్రటరీగా శ్రీరాం, భార్గవి, సౌమ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మధుకర్, అక్షయ్‌కుమార్, మనీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియకు సహకరించిన సీనియర్ స్వేరోస్ నాయకులు రాజు, జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో స్వేరోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రవీణ్ తెలిపారు.

# కమలాపూర్ మండలంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్. లక్ష్మణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారి ఎస్. లక్ష్మణ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా ఉండేలా చూడాలని తెలిపారు. పాత వస్తువుల్లో నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఇంటి పరిసర ప్రాంతాలను తప్పనిసరిగా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలు, పిల్లలకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారికి నేర్పిస్తున్న విద్యా విధానాన్ని కూడా పరిశీలించారు. ఆ తర్వాత మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక, పంచాయతీ కార్యదర్శి రమణా రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మున్సిపాలిటి కార్యాలయం ముందు ధర్నా



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ప్రజా సమస్యలు చెబితే, డబ్బులు ఇవ్వండి అభివృద్ధి చేస్తాం అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటి కార్యాలయం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు గత మూడు నెలలుగా జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని వివిధ రూపాల్లో నిరసన తెలిపిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి, గురువారం ఉదయం రెండు గంటల వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో కొన్ని ఇళ్లలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయలేదని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు దృష్టికి భాదితులు తీసుకురాగా ఆయన స్పందించి కమిషనర్ కి ఫోన్ చేస్తే స్పందించ లేదని, వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ గ్రూపులో కొలకాని రాజు పోస్ట్ చేయగా, ఆ వీడియో చూసిన కమిషనర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కి ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ నువ్వు డబ్బులు ఇవ్వు అభివృద్ధి చేస్తా అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్థి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలకు ఫ్రిడ్జ్, జనరేటర్, ఫ్యాన్లు వితరణ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, రామ సాయి మానవ సేవ ఛారిటబుల్ ట్రస్ట్ సెక్రటరి బచ్చు శివకుమార్ – ప్రేమలత దంపతుల కుమార్తె అమెరికాలో నివాసం ఉంటున్న ద్వితీయ కుమార్తె కండె రాకేష్ దీపిక జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ పిల్లలందరికి ఒక పూట భోజనం ఏర్పాటు చేసి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి అమెరికాలో ఉంటున్న కండె రాకేష్, దీపిక రూ. 30,000 విలువ గల ఫ్రిడ్జ్, రూ. 50 వేల విలువ గల జనరేటర్, రెండు సీలింగ్ ఫ్యాన్ లను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి యాంసాని సమ్మయ్య, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గండి రంజిత్ కుమార్ కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ 8వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీతా కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీతా కార్మికుల హక్కుల సాధన కై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేయడం జరిగింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం అందుకున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ ను గ్రామస్తులు, గౌడ సంఘం నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# ఘనంగా పదవి విరమణ వీడ్కోలు సమావేశం



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన పదవి విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020లో వచ్చిన కరోనా మహమ్మారిని ఎదుర్కొని వందలాది మంది రోగులను పరీక్షించి వారిలో ధైర్యాన్ని నింపి అమ్మలా ఆదరించిన వ్యక్తి రత్నకుమారి అని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 317 ద్వారా బదిలీ కాబడి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2-01-2022 లో చేరి నేటి 31-08-2025 వరకు సుఖం కన్నా బహు జనహితమే మిన్న అనే భావనతో సేవలు అందించి నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సేవాజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, పిఒఎంసిహెచ్ సన జవేరియా, వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్స్, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న గ్రామపంచాయతీ తుది ఓటర్ జాబితా

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా (స్థానిక సంస్థలు)అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్



డేట్ చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డులలో ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28 న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని, ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయం లో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వి. జగదీశ్వర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.97కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఎన్టీపీసీ ట్రాన్స్ ఫర్ డ్యూటీ 1.97 కోట్ల నిధులతో ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కృష్ణనగర్, శ్రీనగర్ కాలనీ, మల్యాపూర్, ప్రశాంత్ నగర్ ప్రాంతాలలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు రామగుండం ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గంలో విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఘనంగా మాతృ భాషా దినోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో మాతృ భాష దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషను మరవకూడదని అన్నారు. తెలుగు భాష గొప్పతనం వివరిస్తూ పిల్లలు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్లు దాసరి తిరుపతి,బాలయ్య లు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ఆదా చేయడానికి,ప్రమాదాల నివారణకు మోటార్ల వద్ద కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఏడిఈ విజయ్ గోపాల్ సింగ్,ఏఈ జూలపల్లి హరీష్, ఎస్ ఎల్ఐ వాగు నాయక్, లైన్మెన్ మొగిలి,అసిస్టెంట్ లైన్మెన్ అనిల్, అరవింద్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో నిర్లక్ష్యం

**తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని బిజెపి నాయకులు అన్నారు. హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం పాలకుర్తి తహశీల్దార్‌కు బిజెపి నాయకులు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి వెంటనేస్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. అభివృద్ధికి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులకి వెంటనే యూరియా నిల్వలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కొత్త పింఛన్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే కొత్త పింఛన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బిజెపి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, కుక్కల గూడూరు మాజీ ఎంపీటీసీ బొద్దు రాయమల్లు, సీనియర్ నాయకులు మల్లేశం గౌడ్, తిరుపతి, కుమార్, రామన్న, సంతోష్, రాజు, రాకేష్ తదితరులున్నారు.

## గాయత్రిలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ పాల్గొని తెలుగు తల్లి చిత్ర పటానికి పూలమాలను వేసి, తెలుగు భాష ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు గ్రాంథిక భాషను ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి వ్యవహారిక భాషలో ఉన్న అందాన్ని, మెలకువలను, మాధుర్యాన్ని విద్యార్థులకు ఉపన్యాసించారు. తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని, ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీవిద్య, శారద, ఆమని, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపల్ రవీందర్ బహుమతులు ప్రదానం చేశారు.

# పెద్దపల్లి వార్త

## ఇద్దరు వైకే ఫౌండేషన్ సభ్యుల రక్తదానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



గోదావరిఖనికి చెందిన వశిష్క అనే 6 ఏళ్ల బాలిక అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు 2 యూనిట్ల ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కుటుంబ సభ్యులు వైకే ఫౌండేషన్‌ను సంప్ర దించారు. దీంతో వైకే ఫౌండేషన్ సభ్యులు అరిగెల వెంకటేష్, రామకృష్ణలు శుక్రవారం రక్తదానం చేశారు. రక్తదాతలకు ఈ సందర్భంగా వశిష్క కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసిన సభ్యులను వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందెం సురేష్, గౌరవ సలహాదారుడు విజేందర్ రెడ్డి, శివాజీ, అనిల్, సాయిలు అభినందించారు.

## మట్టి తరలింపును నిలిపివేయండి

**తహశీల్దార్‌కు గ్రామస్తుల వినతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పాలకుర్తి మండలం కన్నాల శివారు సర్వే నెంబర్ 493, 494లో సూర సంతోష్, మరికొంత మంది వ్యక్తులు చేపడుతున్న మట్టి తరలింపును నిలిపివేయాలని కన్నాల, జీడినగర్ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి తహశీల్దార్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. జెసిబిలు, ప్రొక్లెయిన్‌లతో ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా పెద్ద ఎత్తున మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మైనింగ్, రెవెన్యూ అధికారులు వచ్చి విచారణ జరిపారని, అక్రమంగా మట్టి తరలింపు లెక్క తేల్చి జరిమానా వసూలు చేయాలని గ్రామస్తులు కోరారు. సర్వే నెంబర్ 493, 494, 497 లో మట్టి తరలించడానికి అనుమతులు ఇవ్వవద్దని అధికారులను కోరారు.

## గణేషునికి వ్యాల హరీష్ రెడ్డి ప్రత్యేక పూజలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వినాయక చవితి సందర్భంగా శ్రీ గణేష్ యువమిత్ర మండలి వినోభా నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషునికి బిఆర్ఎస్ నాయకులు వ్యాల హరీష్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి శుక్రవారం నిర్వహించారు. 28వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. హరీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే తమ ధ్యేయమని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షులు కొండ సురేష్,కందుగుల పోశెట్టి కుమార్,కందుగుల ఆకాష్,కుమార్,పొన్నంటి శశికాంత్,రాసమల నికిత్,ఎరుకల సుధీర్, పోయిల రవి, కందుగుల రాజేశ్వరరావు, బోడ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పంది వాగు పై బ్రిడ్జిని తక్షణమే నిర్మించాలి

శిథిలమైన తారు రోడ్ల ను పునర్ నిర్మించాలి ...
సాగునీటి సమస్యలు తీర్చాలి.
బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండలంలోని స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ కువినతిపత్రం సమర్పించారు. చొప్పదండి మండలంలోని ఏకైక వాగు పంది వాగు కొద్దిపాటి వర్షానికి ఉప్పొంగుతూ ఆర్నకొండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాలైన రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో పాటు ప్రయాణీకులు ప్రమాదానికి గురై మృత్యువాత పడే అవకాశం ఉందని తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఆర్నకొండ నుండి మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, పునర్ నిర్మించాలని భూపాలపట్నం వెదురుగట్ట , చొప్పదండి మంగళపల్లి , రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట , చాకుంటా నుంచి వెదురుఘట్టు, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు. వరద కాలువ నుంచి చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలైన గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి చిట్యాలపల్లి మంగళపల్లి తదితర గ్రామాలకు కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని , రేవెల్లి రాగంపేట మినీ ట్యాంక్ బండ్ రిపేరు చేయడమే కాకుండా, ఎల్లంపల్లి నీటితో రెవెల్లి రాగంపేట కుంటలు చెరువు లకు షష్ట నీటి సౌకర్యం



కల్పించాలని వివిధ గ్రామాలలోని కాలువలను పునరుద్ధరించాలని ఈ సంద ర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి, తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్, ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటన విజయవంతం చేయండి.

బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్.



**చొప్పదండి ప్రభాతవార్త,** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కరీంనగర్ పర్యటిస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు ఆయచొప్పదండి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు..కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి, తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్, ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్ముడి రాజు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు చేయూతను అందించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తుమ్మనపల్లి శ్రీవి

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులను నిర్వర్తిస్తున్న తుమ్మనపల్లి శ్రీవిద్య క్రీడాకారులకు చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడ దుస్తులను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందించారు జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులకు ఈ క్రీడ దుస్తులను స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థులకు అందజేస్తారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక సేవలు అందించాలని లక్ష్యం



కలిగి ఉండడం అభినందనీయమని ఉపాధ్యాయురాలు తుమ్మనపల్లి శ్రీవిద్యను ప్రత్యేకంగా అభినందించారు తమ పాఠశాల నుండి క్రీడారంగంలో జాతీయ రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులు ఉన్నారని గుర్తు చేశారు ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రోజు రాజుఅందించిన కృషి వల్ల విద్యార్థులు క్రీడారంగంలో ఉన్నతులుగా ఎదిగారని గుర్తుచేస్తూ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా కుంకుమ పూజ

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని మండల ఆర్యవైశ్య సంఘాల సమైక్య ఆధ్వర్యంలో వినాయక ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో వైశ్య భవన్ లో నెల కొల్పిన వినాయక మండపంలో కుంకుమ పూజను అంగరంగ వైభవంగా నిర్వ హించారు వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య పూజా కార్య క్రమాలను నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు అనంతరము తీర్థప్రసాదాలను వితరణగా అందజేశారు



## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ఖాళీగా ఉన్న భర్తీలను నింపేందుకు స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాల కళాశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు గల ఖాళీలను స్పాట్ అడ్మిషన్ల ద్వారా పూర్తి చేస్తామని తెలిపారు అర్హులైన విద్యార్థులు నేరుగా ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని కోరారు

# చొప్పదండి వార్త



## సోషల్ మీడియా నియోజకవర్గం కోఆర్డినేటర్ గా సతీష్ రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త



చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల సతీష్ రెడ్డిని నియమించారు, అంతేకాకుండా మల్యాల మండల కోఆర్డినేటర్లుగా తాటిపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి ముత్యంపేట గ్రామానికి చెందిన నల్ల సాయికిరణ్ నియమించారు, ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి నియామక పత్రాలను జారీ చేశారు, కాగా కన్వీనర్లుగా నియమితులైన వారిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు,

## వార్డుల వారి ఫోటో ఓటర్ల జాబితా విడుదల

మల్యాల, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుల 2 వ సాధారణ ఎన్నికల 2025 ప్రక్రియలో భాగంగా, మల్యాల మండలంలో వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాలు ,వార్డుల వారి ఫోటో ఓటర్ల జాబితా ముసాయిదాయను విడుదల చేయడం జరిగిందని మల్యాల ఎంపీడీవో స్వాతి తెలిపారు, ఆయా గ్రామ పంచాయతీల వద్ద జాబితాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఇట్టి ముసాయిదా జాబితా పై అభ్యంతరాలపై ఈనెల 30న మండల పరిషత్ కార్యాలయంలో అభ్యంతరాల పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కూడా తెలిపారు,

## ఆర్థిక సహాయం అందజేత

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కోలిపాక శంకరయ్య ు/.లచ్చయ్య కాలికి తీవ్రంగా గాయమై గత నెల రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సామాజికవేత్త తుడి లచ్చన్న వెంటనే స్పందించి వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టి యల్ యువసేన సభ్యులు పిట్టల మనోహార్, బైరి శ్రీధర్,రసూరి రవీందర్,కొలిపాక వేణు,పడాల తిరుపతి, పాల్గొన్నారు

## అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ లో దాన్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ అంజి, అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్ కుమార్, భాస్కర్, ఎల్కపల్లి రాజేష్, శ్రీకాంత్, పొనగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

వేములవాడ ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూల వాగు పొంగిపొర్లడంతో వేములవాడ పట్టణంలోని బతుకమ్మ తెప్ప వద్ద మూలవాగు లో గంగమ్మ తల్లికి చీర కుంకుమ పసుపు తో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్టు తెలిపారు భారీ వర్షాలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ జలకలతో కలకలడుతున్నాయనీ,భారీ వర్షాలు పడిన ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీ రామ్ సాగర్, కడెం వంటి అనేక ప్రాజెక్టులు చెక్కు చెదరకుండా ఉన్నాయనీ,లక్ష కోట్లతో నిర్మించామని గొప్పలు చెబుతున్న కాళేశ్వరం కృంగిపోయిందనీ అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను కడుతుందనీనర్సాల వద్ద పలువరు వరదలో చిక్కుకుంటే కేటీఆర్ వచ్చి రాజకీయాల గురించి



మాట్లాడారనీవరదల్లో చిక్కుకున్న వారికి సహాయం చేయడం మరిచిపోయి కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారుపదివ సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీసం బ్రిడ్జిలను కూడా నిర్మించలేకపోయారనీ,నిన్నటి వరదలకు కేటీఆర్ అసమర్థత కారణం కాదా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు




# యూరియా కోసం రైతుల ఇబ్బందులు

**-కేంద్ర మంత్రులు, బిజెపి ప్రభుత్వం విఫలం**

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు**

ప్రభాతవార్త-కోనరావుపేట:



తెలంగాణకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులు పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఎం జిల్లా నాయకులు ఎర్రవెల్లి నాగరాజు అన్నారు శుక్రవారం కోనరావుపేట మండల సుద్దాలలో విలేకర్ల సమావేశం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి మంత్రుల నిరక్ష ్యం కారణంగా రైతంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. గ్రామీణ ప్రాంతాలలో సొసైటీలలో రైతులు లైన్లు కడుతూ వేసుకున్న పంట ఎక్కడ పాడైపోతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు? బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు కనబడడం లేదా అని అన్నారు రాష్ట్రానికి రావలసిన కోటా ప్రకారం యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం తెలంగాణకు ఇంకా రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందని దాన్ని అందించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరక్ష ్యం చేయడం వలనే రైతంగం ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మొదట్నుంచి బిజెపికి రైతులు అంటే చిన్న చూపు అని గతంలో రైతన్న నడ్డి విరిచే నల్ల చట్టాలు తీసుకొచ్చిందని , దేశవ్యాప్తంగా సమరశీలంగా పోరాడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రైతంగం పట్ల కేంద్ర ప్రభుత్వాము వివక్షత చూపుతుందని అన్నారు ఇప్పటికైనా రైతన్నకి సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వ అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మాసం సురేష్, రవి. బాబు. భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-రూరల్ బిజెపి అధ్యక్షులు పరమేష్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామం వద్ద కలువ గట్టు పైనుండి ప్రవహిస్తున్న నీటిని మరియు మూలవాగు పై నిర్మించిన పలు చెక్ డ్యాంలను వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు పరమేష్ తో పాటు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాలలో మరియు ఇండ్ల వద్దనున్న కరెంటు పోల్స్ వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వినాయక మండపాల వద్ద విద్యుత్ తీగల నుండి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ బిజెపి అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ గుంటి వంశీకృష్ణ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ మందా రాజేందర్ బూత్ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి ఆది జలంధర్ సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్ దాన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మూలవాగుపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

ప్రభాతవార్త కొనరావుపేట:



మూలవాగుపై బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు మిరియాలుకార్ బాలాజీ అన్నారు శుక్రవారం మండలంలోని మూల వాగు పరిసర ప్రాంతాల గ్రామాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బ్రిడ్జిల నిర్మాణం చేపడతానని ప్రకటన చేశారు కానీ ఇప్పటివరకు నిధులు మంజూరు కాలే పనులు ప్రారంభించలేదని వర్షాకాలం వస్తే మూలవాగు ప్రాంత గ్రామాల నుండి రాకపోకలు బంద్ అవుతాయని దీంతో మండల ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని వెంటనే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు భారీ వర్షాలు నే పథ్యంలో రైతులు అత్యవసర పరిస్థితిలోనే బయటకు వెళ్లాలనిరైతులు కరెంటు మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోడిస్ట్రిక్ కౌన్సిల్ మెంబర్ గోట్టే రామ చంద్రం, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భైరగోని సురేష్ గౌడ్, ఉప అధ్యక్షులు చింతల పరుశురాం,చీకటి మధు, కార్య దర్శి పాలకుర్తి శ్రీను,సీనియర్ నాయకులు పురుషోత్తం రావు, జవాజి తిరుపతి గౌడ్, జింక వెంకటి,మోతుకు మోహన్, అబ్బాసాని రాములు, జయంత్ రెడ్డి ,నేరెళ్ల లింబయ్య గౌడ్, బోయిని నరసయ్య, శంకర్ , మరియూ సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్, లంబ వేణు, కదర్ల వికాస్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న దర్శించుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

వేములవాడ ప్రభాతవార్త:



పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి శుక్రవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శన అనంతరం ఆలయం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు వారికి శేషవస్త్రంతో సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్, ప్రోటోకాల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ పాల్గొన్నారు.

# బడితండాలో రోడ్లపై గుంపులుగా తిరుగుతున్న గ్రామ సింహాలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మండలంలోని బడితండా గ్రామంలో శుక్రవారం ప్రధాన వీధుల గుండాకుక్కలు గుంపులుగా తిరుగతూ స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల బెడద కారణంగా ఇంటి నుండి బయటకు రావడానికి విద్యార్థులు, పిల్లలు, వృద్ధులు,వ్యవసాయానికి వెళ్లే మహిళలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కల దాడుల్లో జరిగే ప్రమాదాల గురించి వార్తల్లో చుస్తూన్నామని అధికారులు స్పందించి.ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రుద్రంగి మండల కేంద్రానికి బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులను మంజూరు చేసింది.ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షి స్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుంది.స్థానిక ప్రజల,మహిళల అవశ్యకతలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ఆసక్తితో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు పంపించగా తక్షణమే స్పందించిన కలెక్టర్ రుద్రంగి మండల కేంద్రంలోని రామకృష్ణపూర్ పల్లె వద్ద 5 లక్షలు,అచ్చయా కుంట వద్ద 5 లక్షలు,ఎల్లయ్య కుంట వద్ద 10 లక్షల నిధులతో బతుకమ్మ తెప్ప నిర్మాణం కోసం మొత్తం రూ. 20 లక్షల నిధుల మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బతుకమ్మ తెప్ప నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్య

ప్రభాతవార్త కొనరావుపేట:



ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహా విద్యను అందజేస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రోజా అన్నారు మండలంలోని ఆదర్శ పాఠశాల కేజీబీపీ పాఠశాల లో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఆన్లైన్ ద్వారా ఐఐటి ఫౌండేషన్ కోర్సులు అందజేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు అనంతరం విద్యార్థులకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి సైబర్ నేరాల గురించి అవగాహన క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి కేజీ బిపి ప్రిన్సిపాల్ ఇందిరా. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఏరియా మేనేజర్లకు వినతిపత్రం అందజేత

రామగిరి ప్రభాతవార్త:

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్జి3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్‌రావు, ఏపీఏ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. యూనియన్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలు వెల్లడించడంతోపాటు 35 వాటా ప్రకటించి, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తున్నదని, సింగరేణి సంస్థలో మునుపెన్నడూలేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, కార్మికుల రక్షణ, సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయవలసిన బాధ్యతలను విస్మరించిందని, అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారని ,ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును, కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలని వినతి పత్రం ద్వారా కోరారు. కార్మికుల



హక్కులను కాపాడటం, సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఘోరంగా విఫలమయ్యాయని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత పాడుతూ కాలక్షేపం చేస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి సెంట్రల్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి ఈసంపల్లి రమేష్ కేశవరావు శ్రీకాంత్ రావు గట్టు శీను ఎండి షరీఫ్, పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్ పూర్ణాకర్ వివి గౌడ్ దేవరకొండ తిరుపతి బోగం పూర్ణాకర్ సైన్ల సత్యనారాయణ చిప్ప సురేష్ వీరగోని సంతోష్ గౌడ్ అల్లం తిరుపతి కొప్పుల సురేష్ టి వెంకటేష్ గండి శ్రీనివాస్ బొడ్డు వినయ్ మోటపోతుల ప్రదీప్ ముప్పిడి శంకరయ్య కొలిపాక రాజయ్య పెరక రమేష్ సందీప్ సంజీవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మంత్రి శ్రీధర్ బాబు చే కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మంథని,ప్రభాతవార్త:



మంథని డివిజన్లోని నాలుగు మండలాల లబ్దిదారులకు శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ 101 చెక్కులు గాను 36 లక్షల 36 వేల 500 వందల రూపాయలు విలువచేసే చెక్కులను ,మంథని మండలం 84 కళ్యాణలక్ష్మి (84 లక్షలు 93 వేల 744 ) మంజూరు చేయించిన చెక్కులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతిని పాల్గొన్నారు.

## గాంధీచౌక్ గణేష్ ఉత్సవసమితి వద్ద ఆకట్టుకున్న సౌందర్యలహరి కార్యక్రమం

మంథని ,ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శుక్రవారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవసమితి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద గట్టు మాధవి బృందం నిర్వహించిన సౌందర్యలహరి కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. గణేష్ ఉత్సవ సమితి సభ్యురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని పట్టణంలోని పలు వీధుల నుండి మహిళాభక్తులు ఈసౌందర్య లహరి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సౌందర్యలహరి నిర్వాహకురాలు గట్టు మాధవి బృందాన్ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీచౌక్ గణేష్ఉత్సవ సమితి మహిళలతో పాటు పట్టణంలోని పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పత్తికి తెగులు రాకుండా సూచనలు పాటించాలి

ముత్తారం.ప్రభాతవార్త:



భారీ వర్షాల నేపథ్యంలో పత్తికి వేడుకలు తెగులు రాకుండా రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటించాలని ముత్తారం మండల వ్యవసాయా ధికారి అనూష సూచించారు. ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పత్తి పంటలో ఎక్కడైనా నీరు నిలిచినట్లయితే వెంటనే బయటకు పంపించాలని సూచించారు. వేడుకలు తెగులు రాకుండా కాపర్ ఆఫ్ సిక్లోరైడ్ 3 గ్రాములు ఒకలీటర్ నీటికి కలిపి మొక్కలు మొదలలో నేలపై పోయాలని తెలిపారు. అదేవిధంగా నీటిలో కరిగేమల్టికే 13045ని 5నుంచి 10 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కలకు పిచికారి చేయాలని సూచించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ఓదెల, ప్రభాతవార్త:



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఓదెల మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశానుసారం శుక్రవారం మోడల్ స్కూల్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి చేతుల మీదుగా వాలీబాల్స్, నెట్స్, రింగులు, స్కిప్పింగ్ తాళ్లు, చెస్ బోర్డులు విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వై.రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, పి.ఈ.టి. శ్రీ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారుల కు సన్మానం

రామగిరి , ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలని ఆధ్వర్యంలో శుక్రవారం ప్రఖ్యాత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడాదినోత్సవం క్రీడాకారుల మధ్య జరుపుకున్నారు. మ్యాజిక్ రాజా సభ అధ్యక్షత వహించగా కోల్ ఇండియా, జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న ముకేష్ కుమార్, కె ఎల్ ఎన్ ప్రసాద్, బి సదానందం, అగ్గి నాగరాజు, సారం చంద్రశేఖర్, పుల్లయ్య , అఖిల్ హాకీ ఇతర క్రీడాకారులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, ఓటమిని ఒర్పుతో స్వీకరించడం నేర్పిస్తాయన్నారు. మనమంతా క్రీడా స్ఫూర్తిని మన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగడంతో పాటు ఓటమి ఒక పాఠం, గెలుపు ఒక ప్రేరణ గా తీసుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, ఉపాధ్యక్షులు కేశవ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరడపల్లి గ్రామంలో బిజెపి నాయకులు సైకిళ్ళ పంపిణీ

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఎరడపల్లి గ్రామంలో శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజును పురస్కారించుకొని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు బాసటగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయ మని, విద్యార్థుల పక్షాన, గ్రామ ప్రజల పక్షాన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు కొయ్యడ అశోక్, పోతునూరి రాజు, రాసమల్ల శ్రీనివాస్, మొలుగూరి ప్రశాంత్, జాలిగం నాగయ్య, స్వామి, శ్రీనివాస్ లతో అటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుని కృపతో అందరూ బాగుండాలి

ఐటి మంత్రి శ్రీధర్ బాబు

మంథని,ప్రభాతవార్త:



విఘ్నాలు తొలగించే వినాయకుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయకుని తో విఘ్నాలు తొలగి అందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఈ పండుగను ప్రతిఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఇదే సంతోషంతో నిమజ్జనం కార్యక్రమం కూడా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవసమితి సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును శాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఒడ్నల ప్రవల్లిక, మాజీ కౌన్సిలర్ వికె రవి, ఉత్సవ సమితి సభ్యులు గుడిమళ్ల కుమార్, కొమురోజు మధుకర్, రేపాల రమేష్, బండారి రాజేశం, కొమురోజు సుమన్, పురోహితుడు మంథని రవి, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రాజీవ్ రహదారిపై రైతుల ధర్నా

భారీగా నిలిచిపోయిన వాహనాలు

తిమ్మాపూర్ , ప్రభాతవార్త :

గన్నేరవరం మండల పరిధిలోని గుండ్లపల్లి స్టేజి రాజీవ్ రహదారిపై శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ సెంటర్ కు యూరియా వస్తుందని సమాచారం మేరకు రైతులు సెంటర్ ముందు ఉదయం నుండి పడిగాపులు కాచారు. కానీ యూరియా రాకపోవడంతో రైతులకు ఓపిక నశించి రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. రైతుల ధర్నా తో రహదారిపై వాహనాలు పెద్ద సంఖ్యలో రాజీవ్ రహదారిపై నిలిచిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

# రైతులు శాపనార్థాలు పెడుతుంటే మంచిదా

ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 29:ప్రభాతవార్త:



యూరియా లేక, కరెంటు రాక, ఎరువులు లేక, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెడుతుంటే తమ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి మండిపడ్డారు. శుక్రవారం గంభీరావుపేట మండలం సింగ సముద్రం వద్ద కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడారు. రైతుల పక్షాన నిత్యం ఆలోచించేది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఇటీవల సింగ సముద్రంకు వచ్చే కాల్వ పూడిక తీత పనులను చేయించింది కేటీఆర్ అనే విశయాన్ని మరిచి స్థాయిని మించిన విమర్శలు చేస్తున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ మాట్లాడుతూ సింగసముద్రం మత్తడి దూకుతున్న సందర్భంగా రైతులు సంతోషంగా ఉన్న విశయం తెలుసుకుని దాన్ని సొమ్ము చేసుకునేందుకు అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే మిషన్ కాకతీయ పథకంలో అన్ని చెరువులను బాగు చేసిన చరిత్ర గుర్తుంచుకోవాలన్నారు. సకాలంలో ఎరువులియ్యలేరు కానీ సింగసముద్రం వద్దకొచ్చి పోజులు కొడుతున్నారన్నారు. మల్కపేట కాల్వ నీల్లు కూడా విడుదల చేయాలని పదేపదే కాంగ్రెస్ నాయకులకు రైతులు మొరపెట్టుకున్నా స్పందించలేదనే విశయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48 గంటల గడువులో నీటిని విడుదల చేయాలని ఇచ్చిన హెచ్చరికతో బేంబేలెత్తి విడుదల చేశారని ఎద్దేవా చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, కళ్యాణ్‌నాయక్, ఇల్లెందుల శ్రీనివాసెడ్డి, వంగ శివరాములు,బొమ్మనవేణి సత్యం, రామ భీమేశ్వర్, మొదును దేవరెడ్డి, వరద అనిత్ తదితరులు ఉన్నారు.

## గల్లంతయిన వ్యక్తి ఆచూకీకై ముమ్మర గాలింపు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు వరద ఉధృతికి గల్లంతైన వ్యక్తి ఆచూకి కై శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టారు. నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య (43) వ్యక్తి బుధవారము పశువులను మేపడానికి ప్రాజెక్టు అవతల గడ్డకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో నీటి ప్రవాహానికి



ప్రమాదవశాత్తు కాలుజారి వరద నీటిలో కొట్టుకపోయాడు. గల్లంతయిన వ్యక్తి ఆచూకి కై జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు, గాలింపు చర్యలో భాగంగా రెవెన్యూ, నీటి పారుదల, పోలీసు, ఎస్డిఆర్ ఎఫ్ ల భాగస్వామ్యంతో ఒక్కో టీమ్ లో ఆరుగురు సభ్యులుగా మొత్తం ఐదు బృందాలుగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. తహసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో మొదటిరోజు ఐదు బృందాలుగా ప్రాజెక్టు నుండి మొదలుకొని మల్లారెడ్డిపేట, వెంకటాపూర్, సిరిసిల్ల, అక్కడినుండి మధ్య మానేరు జలాశయం వరకు గాలింపు కొనసాగించారు. గాలింపు చర్యల్లో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ స్థానిక ఎస్సై అనిల్ కుమార్ లతోపాటు రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. నర్మాల పరివాహక ప్రాంతంలోని రైతులు, ప్రజలకు గల్లంతయిన వ్యక్తి ఆచూకీ తెలిసిన పక్షంలో కింది 8712656375 8712656373 నెంబర్లకు ఫోన్ చేయాలని సిఐ సందర్భంగా కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

తరిగొప్పుల, ఆగస్టు 29 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండల పరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన సుంకరి ఐలయ్య ఇటీవల అకాల మరణం చెందాడు. డిసిసి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, గ్రామ అధ్యక్షుడు ఏదునూరి నర్సింహులు ఆధ్వర్యంలో మండల యువనాయకుడు బైకని బాలరాజు యాదవ్ శుక్రవారం బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి దశదినకర్మ కార్యక్రమానికి 50కిలోల బియ్యం అందజేశారు. నిస్వార్థంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న బాలరాజుయాదవ్‌ని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చిలివేరు సంపత్, బృంగి శివకుమార్, పోషిరెడ్డి, కత్తుల సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ అభివృద్ధికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ నూర్ మజీద్ ( అంగడి బజార్) అభివృద్ధి పనులకు గతంలో 4 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుక్రవారం 3,73,334 రూపాయల విలువ గల చెక్కును ఎమ్మెల్యే నివాసం వద్ద నూర్ మజీద్ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ని మజీద్ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సుధాకర్ మైనారిటీ నాయకులు మీర్ ఖాజిం అలీ, సలాఉద్దీన్ మున్నా , షజ్జీ ఫిరోజ్, సుభాన్, ఫరూక్, జాఫర్, మైనార్టీ నాయకులు,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నాను ఎమ్మెల్యే సంజయ్



కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ జలీలి మజీద్ ( న్యూ బస్టాండ్) అభివృద్ధి పనులకు గతంలో 4 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుక్రవారం 3,71,692 రూపాయల విలువ గల చెక్కును ఎమ్మెల్యే నివాసం వద్ద జలీలీ మజీద్ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ గారిని మజీద్ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సుధాకర్,మైనారిటీ నాయకులు మీర్ ఖాజిం అలీ, సలాఉద్దీన్ మున్నా , షజ్జీ ఫిరోజ్, సుభాన్, ఫరూక్, జాఫర్, మైనార్టీ నాయకులు,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## పాఠశాలకు జీవ శాస్త్ర ఉపాధ్యాయుడి కేటాయింపు

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

ఎండపల్లి-ప్రభాతవార్త:

మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాల లో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు లేనందున విద్యార్థులు జీవ శాస్త్ర సబ్జెక్ట్ లో నష్టపోతున్నారనీ పలుమార్లు జిల్లా విద్యాధికారి రాము కు విన్నవించగా ఎట్టకేలకు జీవశాస్త్ర ఉపాధ్యాయుని కేటాయింపు చేసినట్లు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమార స్వామి తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విద్యాధికారి నీ కలసి విషయం తెలుపగా తక్షణమే స్పందించి వెల్గటూర్ మండలంలో పనిచేస్తున్న జీవ శాస్త్ర ఉపాధ్యాయుని కొండాపూర్ ఉన్నత పాఠశాలకు కేటాయించినట్లు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాముని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమారస్వామి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో విద్యార్థులు నష్టపోకుండా విషయాన్ని పలుసార్లు జిల్లా విద్యాధికారికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషిచేసిన కుమారస్వామి నీ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

చందుర్తి ఆగస్టు 29 ప్రభాతవార్త:



విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దౌర్భాగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ అన్నారు. చందుర్తి మండలం నర్సింగా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకుకబడ్డీ, ఖో, ఖో, షార్ట్ పుట్, అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించి భారతి ఫౌండేషన్ సౌజన్యంతో బహుమతులను అందజేశారు , ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, బన్నాజి, మహేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, కార్తీక్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 నుంచి వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1లో సెప్టెంబర్ 1 నుంచి వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1 బాస్కెట్ బాల్, 2న వాలీబాల్, 3న బాల్ బాడ్మింటన్ పోటీలు జరుగుతాయని తెలిపారు. కావున ఆసక్తి గలిగిన ఉద్యోగులు హాజరై క్రీడా పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని పేర్కొన్నారు.

## కళ్యాణలక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి


బయ్యారం,ఆగస్టు29,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని రైతువేదికలో తహశీల్దారు నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై 13కళ్యాణ లక్ష్మి చెక్కులను, 33సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సుమారు 2కోట్ల 22లక్షల 25వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు.

# ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి







■జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

■సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ

## కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (ప్కాడెన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొద్కలెన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి





■నాటి విద్యార్థిగా నేడు ఎమ్మెల్యేగా

## శంకుస్థాపన చేయడం నాకెంతో సంతోషం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే విజయ రమణారావు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను ఇదే ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం, ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పన్నాల రాములు, రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం,పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు చేయూతను అందించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్రీవిద్య

చొప్పదండి ప్రభాతవార్త:





మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులను నిర్వర్తిస్తున్న తుమ్మనపల్లి శ్రీవిద్య క్రీడాకారులకు చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడ దుస్తులను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందించారు జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులకు ఈ క్రీడ దుస్తులను స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థులకు అందజేస్తారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక సేవలు అందించాలని లక్ష్యం కలిగి ఉండడం అభినందనీయమని ఉపాధ్యాయురాలు తుమ్మనపల్లి శ్రీవిద్యను ప్రత్యేకంగా అభినందించారు తమ పాఠశాల నుండి క్రీడారంగంలో జాతీయ రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులు ఉన్నారని గుర్తు చేశారు ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రోజు రాజుఅందించిన కృషి వల్ల విద్యార్థులు క్రీడారంగంలో ఉన్నతులుగా ఎదిగారని గుర్తుచేస్తూ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యులను ఆదేశించారు. ధర్మపురి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని ఆదేశించారు.అనంతరం ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు.మందుల వివరాలను అడిగి తెలుసుకుని, రోగులకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఆర్ ఎం ఓ డా .రామకృష్ణ తదితరులున్నారు.

# భక్తిశ్రద్ధలతో విరాజిల్లుతున్న గణపతి మంటపాలు

-మహిళల ప్రత్యేక పూజలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఎక్కడ చూసిన హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో గత నాలుగు రోజులుగా వినాయక మంటపాలు మహిళలు, పిల్లలతో కలలాడుతున్నాయి. ఉదయం, సాయంత్రం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడంతో మైకుల మారుమ్రోగిపోతున్నాయి. శుక్రవారం హుజురాబాద్ కాకతీయ కాలనీ, జమ్మికుంట మున్సిపాలిటీలోని కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయంలోని వినాయక మంటపాలకు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి గణనాథులకు ప్రత్యేక కుంకుమ అర్చనలు నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు భార్గవ శర్మ ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల అరుణ రవీందర్ భక్తులకు అన్ని విధాల ఏర్పాట్లు చేసారు. ఎక్కడ చూసిన గణనాథుల మంటపాల వద్ద ప్రత్యేక పూజలతో భక్తుల గోత్రానామాలు ప్రతిధ్వనిస్తున్నాయి. శుక్రవారం వర్షభావం ఏమిలేకపోవడంతో పట్టణాలలో, గ్రామాలలో ప్రజలు పనులలో నిమగ్నమైపోయారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లంబోదర గణనాథునిగా వినాయకునికి పూజలు నిర్వహించి, పేళాలు, తీపి పదార్థాలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. వినాయకుని మంటపాల వద్ద ఐదోవ రోజు నుండి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం కావడంతో ఎక్కడ చూసిన వినాయక భజన మండలి హడావుడి పెరిగిపోయింది. శనివారం నాల్గోవ రోజు గజనాన గణపతిగా వినాయకుడు పూజలందుకుంటాడని, స్వామి వారికి చెరుకు గడలు నైవేద్యంగా సమర్పించాలని పూజరులు వెల్లడించారు.

# తహాశీల్దార్‌ను సన్మానించిన మాజీ ప్రజా ప్రతినిధులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల నూతన తహాశీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు జోగిన పల్లి అనుపమ రావును శుక్ర వారం వీణవంక మండలం ఘన్ముకుల గ్రామ మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి మధు సూదన్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు.

# గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కుర్మపల్లిలో రూ.35 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో పనుల జాతరలో భాగంగా శుక్రవారం రూ.33 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ముందుకు సాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తానని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తాను బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, హౌజింగ్ ఏఈ లక్ష్మణ్, పంచాయితీ కార్యదర్శులు రజిత, ప్రాన్సీ, సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

## బేకరీ కార్మికుడు కాసు అజయ్ ని పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు

అజయ్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

మంథని రూరల్, ప్రభాతవార్త:



మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వీట్ హౌస్ లో పనిచేస్తూ బేకరీ యజమాని ఇంటి నిర్మాణ పనిలో తీవ్రంగా గాయపడిన బిట్టుపల్లి గ్రామ యువకుడు కాసు అజయ్ ని శుక్రవారం కరీంనగర్ ప్రతిమ ఆస్పత్రిలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అర్ల సందీప్ , గొర్రెంకల సురేష్ పరామర్శించారు అనంతరం అజయ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిట్టుపల్లి గ్రామానికి చెందిన అజయ్ గత వారం రోజుల క్రితం బేకరి యజమాని బిల్డింగ్ రెండవ అంతస్తు పై నుండి పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడని ఈ ప్రమాదంలో అతని రెండు కాళ్ల విరిగి వెన్నుముక దెబ్బ తినడం వల్ల యువకుడు మంచానికే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయని నాయకులు అన్నారు కావున చికిత్స పొందుతున్న అజయ్ కి మెరుగైన వైద్యం అందించడంలో యజమాని సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన : జడ్జి

గణేష్ఓదెల, ప్రభాతవార్త:




ఓదెల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు ను సుల్తానాబాద్ ,ఓదెల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రజలకు న్యాయపరమైన హక్కులు అలాగే చట్టాలపై అవగాహన కల్పించారు మహిళలకు రక్షణ చట్టాలు,బాలల లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలు ,కార్మిక చట్టాలు అలాగే ఉచిత న్యాయ సహాయం గురించి విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంఈఓ రమేష్, ఎస్సై దీకొండ రమేష్,సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ బాధ్యులు సర్వోత్తమ్ రెడ్డి, భూమయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 5 ప్రభావిత ప్రాంతం రామగుండం కార్పొరేషన్ 43వ డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ శుక్రవారం వినతి అందజేశారు. 43వ డివిజన్ సరైన రోడ్లు లేక అవస్థలు పడుతున్నారని, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. సింగరేణి సెక్టర్ 2 కమ్యూనిటీ హాల్ ను బ్యాంకెట్ హాల్ మార్చాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిటీ హాల్ ముందు గల ఖాళీ స్థలం స్థానిక ప్రజల కొరకు పార్క్ నిర్మించాలని కోరారు. వీటికి జీఎం సానుకూలంగా స్పందించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు దినేష్ తెలిపారు.

## పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని 22 గ్రామాలలో పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని సదాశివ ఫౌండేషన్ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కరపత్రాలను బ్యానర్లను ఆవిష్కరించిన ఎస్సై దీకొండ రమేష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాలను ఎస్సై రమేష్,మాజీ సర్పంచ్ మహేందర్ అభినందించి ప్రశంసించాను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవయవ శరీర నేత్ర దానాలతో పాటు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా,వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వినాయకుల విగ్రహాలు, నిమజ్జనం వరకు వారు నిర్వహించే కార్యక్రమాలు పర్యావరణ హితంగా జరుపే మండపాల నిర్వాహకులకు ఎస్సై రమేష్ చేతులమీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతి ప్రదానం చేయుటకు నిశ్చయించుకున్నాము. నిబంధనలు వినాయకుడి విగ్రహం మట్టితో చేసినదై ఉండాలి నీటి కాలుష్యము కాకుండా నివారించవచ్చు గణేశుడి పూజా సామాగ్రి తెచ్చేవారు ప్లాస్టిక్ రహిత బుట్టలను వాడాలి అన్నదాన కార్యక్రమంలో ప్లాస్టిక్ కోటెడ్ విస్తార్లు,గ్లాసులు,బాటిల్స్, వాడకుండా స్టీలు గ్లాసులు, ప్లేట్లు వాడాలి. మండపంలో భక్తిగీతాలు,భజనలు ఆలపించాలి నిమజ్జనం వరకు, నిమజ్జనం నాడు సౌండ్ సిస్టం,డి.జె, బాణాసంచాతో ధ్వని కాలుష్యం లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ నాయకుడు బైరి శ్రీనివాస్ 45 అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తోపాటు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతుడు నిరుపేదలు కావడంతో స్పందించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు స్పందించి మృతుని కుటుంబానికి శుక్రవారం రూపాయలు యాభై వేలు ఆర్థిక సాయం అందించి తమ ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు బంగారు రమేష్, మాదాసు సతీష్, సబ్బని రాజమల్లు, జిన్నా రామచంద్రారెడ్డి, పొట్టాల మొండయ్య, అల్లం దేవేందర్, ఎనగంటి రవి, సురేష్, నిమ్మల శ్రీధర్, సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టిబిజికెఎస్ దశల వారి



ఆందోళనలో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డికి యూనియన్ నాయకులు వినతి అందజేశారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య మాట్లాడుతూ వాస్తవ లాభాలపై 35శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపు పన్నును రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయపన్నును యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డ్ కి వెళ్లిన కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలన్నారు. వేలం పాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలన్నారు. తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, ముదంపల్లి రాజేశం, దూట శేషగిరి, జనగామ మల్లేష్, వాసర్ల జోసెఫ్, ఉప్పులేటి తిరుపతి రెడ్డి, లక్ష్మణ్, గండు శ్రావణ్, పుప్పాల రవీందర్, మాసాడి సాయి చరణ్, పల్లె సురేందర్, అంబటి శ్రీనివాస్, మీసరాజు, పిడుగు సతీష్, మార్త వెంకటస్వామి, కిరణ్, గడ్డి శ్రీనివాస్, భాస్కర్, దేవేందర్, సురేష్, మచ్చ దేవేందర్, భాస్కర్, టిప్పు సుల్తాన్, మజర్ తదితరులున్నారు .

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ

హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 29 ,ప్రభాతవార్త :

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహవేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు. అనంతరం శ్రీ గోదా వేణుగోపాల భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం ,ములుగు భాస్కర్, వీణ , జూలకంటి ఉపేందర్ ,మమతా , మంచాల శ్రీధర్, కవిత దంపతులు,వెంకటేశ్వర్లు, ధనుష్. అనసూర్యమ్మ. పుష్ప,యలమంచమ్మ, అరుణమ్మ,సత్యవతి, రమ్య,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సలహా కమిటీ సభ్యునిగా హన్మండ్ల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సలహా కమిటీ సభ్యునిగా శ్రీనిధి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎండి 320 (2024 25) మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హన్మండ్ల రాజిరెడ్డి నియమితు లయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



తనను సలహా కమిటీ సభ్యునిగా నియమించినందుకు హన్మండ్ల రాజిరెడ్డి తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎపి జితేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, ట్రెజరర్ డి.సతీష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకోవాలి

**కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు**
**బిఆర్ఎస్ నేత వ్యాల హరీష్ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర ప్రవర్తనను మానుకొని,ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని,లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తథ్యమని బిఆర్ఎస్ నేత వ్యాల హరీష్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్,సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు. వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా




తయారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని, గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని, కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి,బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## డిపిసిలో ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ పాయింట్లను అమలు చేయండి

**సింగరేణి సిఅండ్ఎండికి వినతి**

యైటింక్లయిన్‌కాలనీ,ప్రభాతవార్త:



సింగరేణిలో ఉద్యోగుల డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డిపిసి) లో ఎస్సీ ఉపవర్గీకరణ రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దుర్గా ప్రసాద్, అధ్యక్షుడు బొంకూరి మోహన్ శుక్రవారం వినతి అందజేశారు. ప్రస్తుత, భవిష్యత్తు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీలలో ఎస్సీ ఉపవర్గీకరణ రోస్టర్‌ను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చట్టం నెంబర్ 15, 2025 ప్రకారం జారీ చేసిన మార్గదర్శకాలను కఠినంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించాలని కోరారు. ప్రస్తుత డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ ప్రక్రియను సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకొని, అర్హులైన ఎస్సీ ఉపవర్గాలకు చెందిన అభ్యర్థులు నష్టపోకుండా నిరోధించాలన్నారు.

## గణనాథుని సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వినాయక నవరాత్రులను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఎన్‌సిఓఏ క్లబ్‌లో ఏర్పాటుచేసిన గణనాథుని మండపంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆర్జీ 2 లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ వనజ వెంకటయ్య హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాథ ఆచార్యులు స్వామివారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వనజా వెంకటయ్య కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బంగ్లాస్ ఏరియా గృహిణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఈపీ ఆపరేటర్స్ ప్రమోషన్ల విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు అవలంబిస్తున్న వైఖరిని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 2 ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో ఖండించారు.ఇది వరకే స్ట్రక్చర్ సమావేశాల్లో ఆపరేటర్లకు టైం బాండ్ ప్రకారంగా ప్రమోషన్లు ఇస్తానని హామీ ఇచ్చి గుర్తింపు సంఘం మాట తప్పిందని అసహనం వ్యక్తం చేస్తూ, సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి ఈపి ఆపరేటర్లకు ఆర్థికంగా అన్యాయం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవడం సరికాదనారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు రెండు ఏదైనా మంచి జరు గుతే మేమే చేశామంటే మేము చేశామని చెప్పుకుంటున్నారని అన్నారు. కార్మికులకు న్యాయంగా రావలసిన"డి" గ్రేడ్ నుండి"సి" గ్రేడ్ బ్యాక్ డేట్‌తో ప్రమోషన్లను ఇప్పించి ఏరియస్ అమోంట్ ఎప్పటి వరకు ఇప్పిస్తారనే విషయంపై కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పూర్తి బాధ్యత తీసుకొని సమస్య పరిష్కరించాలని, లేనిచో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని తీవ్రఉద్యమం దాల్చుడానికి సిద్ధపడాలని సిఐటియుపక్షాన కోరుతూ లేనియెడల భవిష్యత్తులో ఐక్య పోరాటాలలో భాగంగా సిఐటియు చేసే కార్యాచరణలో అన్ని యూనియన్ల కార్మికులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## జిఎంను కలిసిన మేనేజ్మెంట్ సర్వీసెస్ హెచ్ఓడి


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యను జిఎం ఛాంబర్‌లో మేనేజ్మెంట్ సర్వీసెస్ హెచ్ఓడి కార్పొరేట్ బి.రవి శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 ఏరియాకు సంబంధించిన మ్యాన్ పవర్, ప్రొడక్షన్, ఐఇడి విషయాలపై చర్చించారు. మొదటి సారి ఏరియాకు వచ్చిన మేనేజ్మెంట్ సర్వీసెస్ హెచ్ఓడి కార్పొరేట్ బి.రవిని జిఎం, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వంశీధర్, ఐటి ట్రైనీ అశ్విని పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుని పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మానకొండూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ టిడిపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి పరామర్శించారు. వారం రోజుల క్రితం ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా, కరీంనగర్ అల్గునూర్‌లోని శ్రీ లక్ష్మినర్సింహ గార్డెన్‌లో పెద్ద కర్మ జరిగింది. ఈ సందర్భంగా కవ్వంపల్లి రాజేశం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పెర్క శ్రీనివాస్, ఈర్ల రవీందర్, ప్రభాకర్ తదితరులున్నారు.

## చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం

**డిఎల్ఎస్ఎ కార్యదర్శి స్వప్న రాణి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి స్వప్న రాణి అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం2లో డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది తమ హక్కులను కోల్పోతున్నారని, అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో తమకు, తమ కుటుంబాలకు, సమాజానికి మేలు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, భాను, సంకీర్తన, ఆర్.చరాన్సీ, బర్ల రమేష్ బాబు, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలకు వాళ్ళ యొక్క జీవితంలో ఆటలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించాల్సిన నియమ, నిబంధనలను, దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయ్యులైన ఆకుల అజయ్, బట్టల మంజులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు.